Entered

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

జులై 30, 2006

అంతా ఆంగ్లమ(మా)యం

హ్యాపీ బర్త్‌డే

(30.7.2006 నుంచి
5.8.2006వరకు)

ఉషశ్రీ
1సం॥, జులై-30
గీత-నందు
సాల(గ్రామపురం-విశాఖపట్నం



ఎస్. నిఖిల్
పార్వతి(బుజ్జి)-అర్జున్
పరవాడ-విశాఖ

బి. లక్కీ
1సం॥, ఆగస్టు-5
మమత-జంగయ్య
ఆరుట్ల-రంగారెడ్డి



ఎస్. వాసు
ఆగస్టు-3
నాగలక్ష్మి-వెంకటరాంబాబు
జి.కొండూరు-కృష్ణా



ఎస్. వెన్నెల
8సం॥,ఆగస్టు-5
రంగమ్మ-వెంకటేశ్వరరావు
దర్శి-ప్రకాశం

జి. అపర్ణ
1సం॥, జులై-2005
పద్మావతి-బాలనగయ్య
మార్కాపురం-ప్రకాశం

ఎస్. పద్మజా వాగ్దేవి(ప్రహేళిక)
1సం॥,ఆగస్టు-2
బాలభారతి-ఎస్.వి.జగన్నాథరావు
మద్రిపాలెం-విశాఖపట్నం

జునేద్ ఆసీమ్
1సం॥,జులై-2005
ఆసియా అంజుం-ఎం.హెచ్. ముజాహిద్
కొత్తగూడెం-ఖమ్మం

పి. ప్రవీణ్‌కుమార్
5సం॥, జులై-2001
శారద-హేమసుందరరావు
కోష్ట-శ్రీకాకుళం

నా ప్రగాఢ నమ్మకం.

మన అతిథి గురించి...

పేరు	: కాళీపట్నం రామారావు
జననం	: 9-11-1924
జనన స్థలం	: మురపాక (లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా)
విద్య	: ఎస్ఎస్ఎల్‌సి
పూర్వ ఉద్యోగం	: ఉపాధ్యాయుడు
తొలి రచన	: ప్లాట్‌ఫారం ('చిత్రగుప్తుడు' పత్రికలో)
అవార్డులు	: సినిమా కథలు (యజ్ఞం, పెళ్లిపుస్తకం)
ప్రత్యేకత	: కథానిలయం స్థాపన
కథానిలయానికి స్ఫూర్తి	: రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
రచనలో స్ఫూర్తి	: పుస్తక పఠనమే
ఇతరుల నుంచి నేర్చుకున్నది	: ఎలా రాయాలి, ఎలా రాయకూడదు
ఆశయం	: తెలుగులో వచ్చిన కథలన్నిటినీ పదిలపర్చి ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రపంచంలోని మారుమూల ప్రాంతాలకు అందుబాటులోకి తేవడం.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి జామెట్రికల్ ప్రొగ్రెషన్ లెక్కన రోజురోజుకూ విజృంభిస్తోంది. దాని ప్రభావం అదే వేగంతో మానవజీవితంపైనే కాక సమస్త జీవకోటిపైనా పడుతోంది. అవి వినాశం దిశగా పరుగులు తీస్తున్నాయి. అయితే పుట్టి మునగకముందే దీనిని అడ్డుకునే శక్తులు మేల్కొంటాయనే నా ప్రగాఢ నమ్మకం.

23.07.2006

ఈ సంచికలో...

టపా ... 2
టర్నింగ్ పాయింట్ ... 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
క్యాంపస్ ఛాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
మనమూ మన నమ్మకాలు... 20

ఇలా వుందామా... 7
జర సోచాయించండి

కథ 18
కసి

ఇంకా...

సీరియల్ 8
తెలుగుగడ్డ
ఆరోగ్యం ... 17
సమీక్షణం ... 21
మనసా... తెలుసా ... 22
టీ బ్రేక్ ... 23
కొత్త పుస్తకాలు ... 24

అట్టమీది కథ

ఈ నెల 16వ తేదీ స్నేహసంచికలో వెలువడిన అట్టమీదికథ 'వేలూరు సిపాయిల తిరుగుబాటు' ఆసక్తికరంగా ఉంది. వేలూరు కోట విశిష్టతను తెలుసుకున్నాం. బ్రిటీషువారు మనవారిపై ఎంత క్రూరంగా ప్రవర్తించారో కదా. ఆ తిరుగుబాటు జరిగి రెండు వందల సంవత్సరాలు అయిందని చదివి ఆశ్చర్యపోయాం. ఈ కవర్‌స్టోరీ ద్వారా ఎన్నో తెలియని విషయాలు తెలుసుకున్నాం. న్యాయసలహాలు శీర్షిక ఉపయోగకరం. రుచిలో అందిస్తున్న వంటకాలు బాగుంటున్నాయి.

అరుణ, హైదరాబాద్

స్ఫూర్తి

'మన అతిథి'లో చెన్నమనేని హనుమంతరావు గారు చెప్పిన విషయాలు స్ఫూర్తినిచ్చాయి. మానవతాదృక్పథం నేడు అంతరించిపోయింది. డబ్బే ప్రధాన ధ్యేయం అయింది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోనే సంస్కరణలు తీసుకురావాలి. అప్పుడే యువతకు ఉజ్వల భవిష్యతు ఉంటుంది.

రాజేశ్వర్, విజయవాడ

శాంతి సత్కారాలు

'టర్నింగ్ పాయింట్' శీర్షికలో 'విస్ఫోటం నుండే శాంతి సత్కారాలు' ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నాం. అంతగొప్ప శాస్త్రవేత్తను పిచ్చివాడంటూ గేలిచేయడం బాధకలిగించింది. కార్టూన్లు నవ్వు తెప్పించాయి. 'న్యాయసలహాలు' శీర్షిక ద్వారా ఉచితంగా సలహాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు.

వేలూరు కవిత, కాణిపాకం

సైన్సు సంగతులు...

'విజ్ఞాన వీచిక' శీర్షికలో భూమిని తాకే గ్రహశకలాలకై వేట ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. మా పిల్లలు ఈ శీర్షికను చాలా ఆసక్తిగా చదువుతారు. సైన్సు సంగతులను చాలా చక్కగా వివరిస్తున్నారు. రుచిలో వంటలు బాగున్నాయి. అట్ట చివరి కథ 'నిజాయితీ' ఆకట్టుకుంది. కథ బాగుంది.

చంద్రిక, తూర్పుగోదావరి

చైతన్యం

'తెలుగుగడ్డ' సీరియల్ ఆసక్తికరంగా సాగుతోంది. ప్రతాపరెడ్డి, యాదవరెడ్డి గ్రామస్తులందరికీ శిక్షణివ్వడం చాలా స్ఫూర్తిదాయకం. ఆ స్ఫూర్తితోనే ఊరివాళ్లందరూ కలిసి రజాకార్లను తరిమికొట్టారు. ఇలా ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం తీసుకురావడం ప్రస్తుత పరిస్థితులలో ఎంతో అవసరం.

వెలగ రామారావు,
కావలి, నెల్లూరు జిల్లా

పెంపకం

'ఇంటిసంగతులు' శీర్షికలో 'మన ప్రతిబింబాలు- పిల్లలు'లో పిల్లలనెలా పెంచాలో చక్కగా చెప్పారు. తల్లిదండ్రుల పెంపకమెలా ఉంటుందో పిల్లల ప్రవర్తనను బట్టే అంచనా వేయగలం. 'ఇలా ఉందామా' శీర్షికలో పెళ్లి ఈ కాలప్పిలల మనోగతాన్ని తెలిపింది.

రాకేష్, రాజమండ్రి

కబుర్లు

'సినిమా కబుర్లు'లో 'అనుబంధానికి చోటెక్కడిది?' అంటూ రమాప్రభగారు చెప్పిన కబుర్లు బాగున్నాయి. నేను ప్రతివారమూ ఈ శీర్షికను తప్పక చదువుతాను. బాలల పేజీ మా పిల్లలకెంతగానో నచ్చుతోంది. కలర్‌లో తీసుకువస్తే బాగుంటుందేమో ఆలోచించగలరు. కార్టూన్లు నవ్విస్తున్నాయి.

రాంగోపాల్, తెనాలి

కథ

'ఇంటర్వ్యూ' కథ బాగుంది. 'మనమూ - మన నమ్మకాలు' శీర్షికలో కారణం ద్వారా మూఢనమ్మకాలను పెంచుకోకూడదని చెప్పారు. చాలా మంది తమ పిల్లలకు సుస్తీ చేస్తే దిష్టి తగిలిందనే భావిస్తారు. కార్టూన్లు కడుపుబ్బ నవ్విస్తున్నాయి. అవీ ఇవీ పేజీ చాలా బాగుంది.

టి. గీత, ఉస్మానియా యూనివర్సిటీ

మనసా...

'మనసా తెలుసా' శీర్షికలో మానసిక పరమైన వత్తిళ్లకు ఉచితంగా సలహాలిస్తున్నారు. చాలా బాగుంది. దీని వల్ల టీనేజీపిల్లలు చాలా వరకూ తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశముంది. న్యాయసలహాలు చాలా మందికి ఉపయోగకరంగా ఉంటున్నాయి. సలహాలు పెంచగలరు.

రాము, వరంగల్

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	
రూ.130/-	రూ.170/-	రూ.210/-	రూ.510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ.150/-కే

ఇవన్నీ!

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్క సీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

\- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

\- వి.కె. రాజు, రాజమండ్రి

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

-కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

\- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు, ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

\- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

POST BAG NO.8569, New No. 203, Habibullah Road,
(Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/-లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

3729

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

టర్నింగ్ పాయింట్

సత్య

భార్యకోసం బాండ్ ఎయిడ్ తయారీ

"జోసఫిన్ ఏమిటా పరధ్యానం... ఎన్నిసార్లు వేళ్లు కోసుకుంటావ్...."

"నాకేమైనా సరదా అనుకుంటున్నావా మై డియర్ డిక్సన్... నిన్నే తలచుకొంటూ పని చేస్తుంటే నాకు తెలియకుండానే అలా అవుతోంది. ఇక ముందు జాగ్రత్తగా ఉంటా సరే నా....."

"ఆ... ఇలా వేళ్లు కోసుకొంటే ప్రతిసారీ నిన్ను ఆస్పత్రికి తీసుకు వెళ్లాలంటే ఎంత ఇబ్బంది నాకు, డ్యూటీ వదిలి రావాలంటే కుదురుతుందా?"

"ఓకే మై హనీ......." అని గారాలు పోయింది గాని మరుసటి రోజే మరోసారి గాయం చేసుకుంది. ఇదంతా 1917 నాటి కథ. అమెరికాలోని న్యూ బరన్స్‌విక్‌లో జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి పత్తికొనుగోలు ఉద్యోగిగా డిక్సన్ పని చేస్తున్నాడు. వివాహమైన కొద్దిరోజులకే తన భార్య తరచు వేళ్లు కోసుకోవటం గమనించిన డిక్సన్ స్వంత వైద్యం మొదలు పెట్టాడు. ఆ క్రమంలో చేతికి పెద్ద కట్టు కట్టటంతో ఆమెకు ఇబ్బంది, చూడటానికీ బాగుండటం లేదు. దాంతో ఆలోచించిన డిక్సన్ కట్టు చిన్నదిగా చేయాలనుకున్నాడు. సర్జికల్ టేపుకు నీటిలో మరగబెట్టిన గాజు గుడ్డను చిన్నదిగా మడతపెట్టి పాడ్‌గా తయారు చేసి దానిపై టేపు వేసి అది ఊడిపోకుండా మరో చుట్టుచుట్టి అతికించాడు. తాను చేసిన ప్రయోగాన్ని తోటి ఉద్యోగితో ఏదో సందర్భంలో చెప్పాడు. అతను వెంటనే "అరే డిక్సన్, నువ్వు ఈ విషయాన్ని మన యాజమాన్యంతో చెప్పు" అని సలహా ఇచ్చాడు. అయితే డిక్సన్ చెప్పిన అంశాన్ని కంపెనీ అధికారులు ముందు విశ్వసించలేదు. కొట్టిపారేశారు. అయితే డిక్సన్ తనకు తానుగా చేతికి చిన్నకట్టుకట్టుకొని ప్రదర్శించటంతో "ఇదేదో బాగుండేట్లుందే" అని ఆలోచనలో పడ్డారు. అప్పటికే దూది, గాజు గుడ్డలతో బ్యాండేజ్‌లు సరఫరా చేయటంలో పేరు పొందిన జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ తొలి ఏడాది మార్కెట్‌లో పెద్దగా వినియోగదారులను ఆకర్షించలేకపోయింది. ఎందుకంటే అవి రెండున్నర అంగుళాల వెడల్పు, 18 అంగుళాల పొడవు ఉండి పెద్దగా ఉండటమే. ముందు ఉచితంగా సరఫరా చేసిన కంపెనీ తరువాత వాటి సైజును క్రమంగా తగ్గించుకుంటూ వచ్చింది. ఆదరణ పెరగటంతో 1958 నాటికి వంద బిలియన్ల బ్యాండ్ ఎయిడ్‌లు విక్రయించింది. దాని రూపకర్త అయిన డిక్సన్ ఉద్యోగం నుండి రిటైర్ అయ్యేంత వరకు అంటే 1957 వరకు కంపెనీ ఉపాధ్యక్షుడిని చేసింది. తరువాత నాలుగేండ్ల వరకు బోర్డ్‌ఆఫ్ డైరెక్టర్‌గా ఉండి డిక్సన్ మరణించాడు. తొలి ఏడాది కేవలం మూడువేల డాలర్ల విలువగల సరుకు మాత్రమే అమ్మిన కంపెనీ డిక్సన్ మరణించే సమయానికి ప్రతి ఏటా మూడు కోట్ల డాలర్ల విలువగల బ్యాండ్‌ఎయిడ్స్‌ను విక్రయించింది.

*

బాబాయి ఆస్తి...

మా తాతకు ఇద్దరు భార్యలు. మొదటిభార్య చనిపోయిన తర్వాత రెండవ వివాహం చేసుకున్నారు. మొదటి భార్యకు ఒక కుమారుడు. ఆయనే మా నాన్నగారు. రెండవ భార్యకు నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. మా తాతగారు **6-10-1946**న వీలునామా రాశారు. ఆస్తి పంచేనాటికి ఈ మొత్తం సంతానంలో ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు మైనర్లట.

అందువలన మా తాత ఆస్తిని నాలుగు భాగాలు చేశారు. తనకు ఒక పాలు, మా నాన్నకు ఒక పాలు, మిగిలిన ఇద్దరు మైనర్లకు చెరో పాలూ రాశారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు తానే బాధ్యత వహిస్తానని వీలునామాలో రాశారు.

కాలక్రమంలో మా తాత, మా మామ, మా నాన్న చనిపోయారు. ఆడపిల్లలకు **1970**లో పెళ్లిళ్లయ్యాయి. మిగిలిన ఆస్తిని ఇద్దరు అన్నదమ్ములు పంచుకున్నారు. దానిగురించి మా నాన్నగారు ఏమీ మాట్లాడలేదు. మా ఆఖరి చిన్నాన్నకుటుంబం **2001**లో యాక్సిడెంటుకు గురైంది. ఆ దుర్ఘటనలో భార్యాభర్తలిద్దరూ చనిపోయారు. వారికి పిల్లలు లేరు. ఎవర్నీ దత్తత తీసుకోలేదు. వారి ఆస్తి సుమారు **70**లక్షలుంటుంది. ఆ ఆస్తి మొత్తం పెద్దచిన్నాన్న అనుభవిస్తున్నాడు. మా నాన్న నాకు చిన్న యిల్లు మాత్రమే ఇచ్చారు. నాకు ముగ్గురు తోబుట్టువులు, వాళ్ల పెళ్లిలకు, పేరంటాలకు ఆస్తి అంతా ఖర్చయిపోయింది. 'మీ ఆఖరి చిన్నాన్న ఆస్తిలో నీకూ హక్కుంటుంది' అన్నారు ఊళ్లో పెద్ద మనుషులు. మా అమ్మ ఫిబ్రవరి, **2006** సంవత్సరంలో చనిపోయారు. మా తాత రాసిన వీలునామా ఆవిడ పెట్టెలో దొరికింది. దాని కాపీ మీకు పంపుతున్నాను. మీరు పత్రికా ముఖంగా సమాధానం తెలియజేయగలరు.

నల్లం సత్యనారాయణ, భీమవరం.

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది

మీరు వివరించిన విషయాలను బట్టి మీ తాతగారి వాటా అతడి తదనంతరం మీ ఇరువురు బాబాయిలు, మీ తండ్రి పంచుకున్నారు. ఒక బాబాయిగారి ఆస్తికి వారసులు లేరు. కావున ఆస్తిని మీ ఇంకొక బాబాయి గారు అనుభవిస్తున్నారు.

అతనితోపాటు మీకూ ఆ ఆస్తిలో సమాన హక్కుంటుంది. మీ నాన్నగారి తల్లులకు అంటే మీ తాతగారి భార్యలకుగాను బాగ పంపిణీ చేపట్టలేదు. తన కొడుకులకు మాత్రమే ఆస్తి పంచాడు. అదే విధంగా చనిపోయిన మీ బాబాయి గారి ఆస్తిలో మీ బాబాయిగారితో పాటు మీ నాన్నగారికి సమానమైన హక్కుంటుంది. వారి వారసులుగా మీరు క్లయిమ్ చేయవచ్చును. దాంట్లో మీ బాబాయిగారికి ఎంత హక్కు ఉందో మీ నాన్నగారికీ అంత హక్కు ఉంటుంది.

ఇంటి సంగతులు

ఇంద్రగంటి జానకీబాల

పెద్దరికం

భర్త రామశర్మ మీద సరోజకు మంచి అభిప్రాయమే ఉంది. కష్టాల్లో ఉన్నవాళ్లకు సాయం చేయడంలో ఆ భార్యభర్తలది ఒకటే అభిప్రాయం.

తనకులం వాళ్ళంటే కాస్తంత ఎక్కువ జాలి రామశర్మకు. అయినవాళ్ళకు ఏదో ఒకటి చేయాలనే తపన కాస్త ఎక్కువ. "పేదరికానికీ, కష్టాలకీ, అవసరాలకీ కులంతో పనేముంది?" అంటూ తరచూ వాదిస్తూ



అతను "అవునవును" అంటూనే ఉంటాడు.

రామశర్మకు భార్య సరోజంటే ఇష్టమే కాదు, గౌరవం కూడా. దానధర్మాల విషయంలోనూ, మరే స్వవిషయంలోనూ ఆమె అడ్డు చెప్పదు. అదే అతని సంతోషం.

"అయ్యో మనవాళ్లే. బాగా బతికి చెడినవాళ్లు కాస్త చేయూత" అంటే –

"చేతనైతే తప్పకుండా సాయం చేయండి. ఆ 'మన వాళ్లు' అనే మాటే నాకు గిట్టదు" అంటుంది సరోజ.

దానికి భర్త

"ఏదో అభ్యుదయభావాలెక్కువలే" అని సరిపెట్టుకుని, నవ్వుకుంటూ తనపని చేసుకు పోతాడు. ఒకరి విషయాల్లో వేరొకరు అడ్డుపడరు. అందువల్ల వారి మధ్య సైద్ధాంతిక విభేదాలే తప్ప వ్యక్తిగతాలేం ఉండవు.

ఆరోజు ఇద్దరూ కూర్చుని కాఫీ తాగుతుండగా ఒక పెద్దాయన చనువుగా తలుపు తోసుకుని లోపలికొచ్చేశాడు. ఆ వచ్చిన తీరు చూసి ఆయనెవరైనా దూరపుబంధువా? మనం మర్చిపోయామా? అని ఇద్దరూ సంశయంలో పడిపోయారు.

వెంటనే ఆ వచ్చిన పెద్దమనిషి "అయ్యా మేం..." అన్నాడు. సహజంగానే సరోజ చిరాకుగా కదిలింది. భర్తమీద కాస్తంత కోపంగానూ ఉంది.

అతను మాత్రం "చెప్పండి" అంటూ నమస్కరించాడు.

"నా పేరు రాధాస్వామి. నేను రైల్వేలో పనిచేసేవాణ్ణి, రిటైరయ్యాను. ఇంకా ఇద్దరాడపిల్లలకు పెళ్లిళ్ళు చేయాలి. చిన్న వ్యాపారం మొదలుపెట్టాను" అంటూ చేతిసంచీ లోంచి కొన్ని గుమ్మడి వడియాలు, పొట్టువడియాలు, నాలుగు కారం అప్పడాలు అక్కడపెట్టి "తీసుకుని రుచిచూడండి. ఇవన్నీ మేం చేస్తాం.. అంటే మీ ఆంటీ చేస్తుంది" అన్నాడు నా వంక చూస్తూ.

రామశర్మకు గుమ్మడి వడియాలు చూస్తే మనసంతా గుమ్మడి పాదులా చుట్టుకుపోయింది ఆనందం.

"ఇదిగో నువ్వు చూడవోయ్" అన్నాడు పరవశంగా. ఇద్దరూ కలిసి కావలసినవన్నీ ఆర్డరు చేశారు. వారం తిరక్కుండా చెప్పినవన్నీ తీసుకొచ్చి అయిదు వందలు బిల్లు చేసి తీసుకెళ్లిపోయాడు.

ఈ అప్పడాలంకుల్ రాకతో వాళ్లకు పనులెంతో సులువుగా అయిపోతున్న భావం కలిగింది.

మూడోసారి వచ్చినప్పుడు పెట్టుబడికి బొత్తిగా చెయ్యి తిరగడం లేదని ఓ మూడు వేలు సర్దాలని అడిగాడు అప్పడాలంకుల్.

"మేమూ పెన్షన్ మీదే కదా నెట్టుకొస్తోంది, అంత డబ్బు సర్దాలంటే కష్టం" అన్నారిద్దరూ.

"అబ్బే ఎందుకు – ఒక నెలలో ఇచ్చేస్తా" అన్నాడా అంకుల్.

ఏదో అవసరానికి దాచుకున్న డబ్బు ఇచ్చారిద్దరూ అయిష్టంగానే. ఆ తరువాత ఒక రెండువందల రూపాయల సరుకులు తెచ్చిచ్చి, రెండు వందలు వసూలు చేసుకుని, తీసుకున్న డబ్బు తీసుకున్నట్టు ఇచ్చేట్టుగా మాట్లాడి వెళ్లిపోయాడు. ఆ తర్వాత సరుకూ లేదు డబ్బూ లేదు.

సరోజా, రామశర్మలు చిరాకుపడడం మొదలెట్టారు. మూడు నెలలు గడిచిపోయాయి. ఇద్దరూ ఒకర్నొకరు సాధించుకోవడమే మిగిలింది.

"మనవాళ్లు.. మనవాళ్లు అన్నారుగా.." అనేది సరోజ

"నిజాయితీ లేకపోవడానికి కులంతో ఏం పని?" అనేవాడు రామశర్మ.

"మరి ఇన్నాళ్ళూ నేను చెప్పిందదే" అనేదామె.

"మరిక తగవెందుకు" అంటూ విసుక్కునేవాడు.

అయితే అప్పడాలంకుల్ మొహం చాటేయలేదు. తరచూ రోడ్డుమీద కనిపిస్తూ నమస్కారాలు పెడుతూ, క్షేమసమాచారాలు అడుగుతూనే ఉన్నాడు. ఒకటి రెండుసార్లు మొహమాటపడినా, ఒకరోజు సరోజ అడిగింది.

"అదా తల్లీ! అలాగే. నా కూతురి లాంటి దానవుకదూ. చూస్తానమ్మా" అన్నాడు. సరోజ అవాక్కయింది. మళ్లీ మామూలే. ఆయన కనిపిస్తూనే ఉన్నాడు. దొంగ దణ్ణాలు పెడుతూనే ఉన్నాడు.

"పెద్ద పదవుల్లో ఉన్నవారూ, పెద్ద కులంలో పుట్టినవారూ ఏ తప్పు చేసినా దర్జాగా తిరిగే వీలుందన్న మాట" అనుకుంది సరోజ.

ఇలా వుందామా...

వి. నాగరత్న

జర సోచాయించుండ్రి

టీవీలో, పేపర్లో 'ఒకటి కొంటే ఒకటి ఫ్రీ', 'వంద రూపాయలకే పాంటు, నూటయాభైకి షర్టుపాంటూ' తరహాలో తెగ ప్రకటనలిస్తుంటారు. ఇంకొన్నిసార్లు ఆషాఢమాసం, శ్రావణమాసం, అట్లతద్ది, బోనాల పండుగ, ఈస్టర్, బక్రీద్ - ఇలా ఏదో ఒక సందర్భాన్ని పురస్కరించుకుని 'కనీవినీ ఎరుగని డిస్కౌంట్లు ఇచ్చేస్తున్నామహో, ఆలసించిన ఆశాభంగం.. రండహో, కొని తరించండహో' అంటూ చెవుల్లో తెగ హోరు పెడుతుంటారు.

ఇలాంటివి కేవలం ఆశ్చర్యంలో ముంచడం కాదు, విపరీతమైన చిరాకు తెప్పిస్తాయి. ఒకటి కొంటే రెండోది ఉచితంగా ఎలా ఇస్తారు? అయితే రెండిటి వెలా కలిపి ఒకదానికే చెప్పి, రెండోది ఊరికే ఇస్తున్నట్లు నటించాలి. లేదా రెండూ పరమ నాసిరకానివయ్యుండి ఇలా ఉతగ్గానే రంగుపోయి, సగానికి సగం ష్రింకయ్యే చౌకబాపతయ్యుండాలి. మనకి పండగైతే వాళ్ళెందుకు చవగ్గా ఇస్తున్నారు? దుకాణ యజమానేం మనం మాంగారా, తాను నష్టపోయి వం న కి మంచి చేయడానికి? ధర తగ్గిస్తున్నారు అంటే ముందు ఎక్కువ చెప్పి, ఆనక తగ్గించి



'చూశారా ఎంత తగ్గించావో' అని గూడలెగరేయడమైనా కావచ్చు. లేదంటే చాలాకాలంగా మిగిలిపోయిన సరుకును (ఓల్డ్ స్టాక్) సేల్ చేయాలనే ఉద్దేశమైనా కావచ్చు. కాకుంటే 20 నుంచి 63 శాతం తగ్గింపు ధరలేంటి మన చెవిలో కాలీఫ్లవర్లు పెట్టడం కాదూ?!

అమ్మే ప్రాంతాన్ని బట్టి ధరల్లో తేడా వుండే మాట నిజం. బంజారాహిల్స్‌లోనో, అబిడ్స్‌లోనో కొన్న వస్తువుకీ కోఠీలో, సికింద్రాబాద్ స్టేషన్ వద్ద కొన్న వస్తువుకీ రేటు చాలా తేడా వుంటుంది, సమానమైన నాణ్యత వున్నప్పటికీ. తమ షాపుకు వచ్చే వ్యక్తుల స్తోమతునుబట్టి, దుకాణానికి చెల్లించే అద్దెనుబట్టీ ఆ తేడా గనుక ఈ మాత్రమైతే అర్థం చేసుకోగలం. కానీ ఉత్తిపుణ్యానికి కారు చవగ్గా ఇస్తూ, పైగా ఆ సంగతి నలుగురికీ చాటిచెప్పేందుకు ప్రకటనలు, హోర్డింగులంటూ లక్షలు తగలేస్తున్నారంటే ఏంటర్థం? వాళ్ళేం దానవీరశూర కర్ణులా, లేక లోక కల్యాణంకోసం నెత్తిన చెంగేసుకోడానికి సిద్ధమౌతున్నారా?

ఇంకో దుస్తుల కంపెనీవారైతే మరో వందడుగులు ముందుకేసి 'వెయ్యి రూపాయిలు ఖరీదు చేసే చీరలు, డ్రెస్ మెటీరియల్ కేవలం వంద రూపాయలకే, రెండువేలు ఖరీదుచేసే ప్యూర్‌సిల్క్ చీరలు, ఫాన్సీ డ్రెస్ మెటీరియల్ కేవలం రెండొందల రూపాయలకే, ఈ ఆఫర్ కేవలం రెండురోజులు మాత్రమే, తప్పక విచ్చేయండి టాటా సోషల్ సెంటర్...' అంటూ ప్రకటన గుప్పిస్తుంటారు. ఇది దాదాపు ప్రతినెలా వినిపిస్తూనే వుంటుంది. ఆ యాడ్ చూస్తోంటే కోపం నషాళానికంటుతుంది. అంటే తొమ్మిదొందలు, పద్దెనిమిదొందలు నష్టపోయి మనమీద ఇంత దయ కురిపించడంలో అర్థమేంటో?!

మొన్నోరోజు కోఠీలో బస్ దిగి నడుస్తోంటే 'మూడు పంజాబీ డ్రెస్‌లు వంద రూపాయలకే' అంటూ నలుగురు మనుషులు అనర్గళంగా అరుస్తూ దారేపోయేవాళ్ళందర్నీ ఆపుతున్నారు. 'ఎంత ఫుట్‌పాతైతే మాత్రం ఇంత చవగ్గా ఎలా ఇవ్వగల్గుతున్నారు?' అనడిగింది ఓ భామామణి.

ఇంకొకామె పోలిథిన్ కవర్లలో ప్యాక్‌చేసి వున్న డ్రెస్‌లు వేరొకరు ఎక్కడ ఎంచేసుకుంటారోనని సూపర్‌ఫాస్ట్‌గా తీసేసుకుంటూ "వీళ్ళకి షాప్‌రెంటూ, టాక్సు గట్రా వుండవుగా" అంది.

మరొకావిడ వెనగ్గా నిలబడి "నేనిలా అనుకునే కక్కుర్తిపడి కొనుక్కెళ్ళాను. తీరా చూస్తే అవన్నీ సెకెండ్‌హ్యాండువి.. దయచేసి వాటిజోలికి పోకండి" అంది అక్కడ నిలబడ్డ అందర్నీ ఉద్దేశించి.

"మీకేం పొయ్యేకాలమయ్యా, సెకెండ్‌హ్యాండువి ఇష్టమై కొనేవాళ్ళకి అమ్ముకో.. కానీ కవర్లలో పెట్టి కొత్తవాటిలా మోసంచేసి అంటగడ్తారా?" అని తిట్టిందో ధైర్యస్తురాలు.

"అయ్యయ్యో ఆ మాటలు మీరెవరూ నమ్మకండమ్మా, ఇవన్నీ సరికొత్తవి, బాంబేనుంచి నిన్నే వచ్చాయి" అంటున్నారు అమ్ముకునే కుర్రాళ్ళు. పనిలో పనిగా తమ గిరాకీ చెడగొట్టినావిణ్ణి తెలుగులో, హిందీలో తిట్టారు కూడా.

అదన్నమాట సంగతి. ఇవాళారేపూ నీతీనిజాయితీ అనేవి భూతద్దంతో వెతికిచూసినా కనిపించవు. మార్కెటింగో కళ. అది తెలిస్తే చాలు రాళ్ళని కూడా రత్నాలని చెప్పి ఇట్టే అమ్మేస్తారు. ఇక రంగు వెలిసే బట్టలు, ష్రింకయ్యే దుస్తులను అమ్మడం బ్రహ్మవిద్యా? వాడిన దుస్తులకు ఇస్త్రీచేసి కొత్తవాటిగా చెలామణీ చేయడం ఏమంత కష్టం? పది రూపాయల ఖరీదు చేసేది రూపాయికిచ్చేసే ఔదార్యం ఏమిటి, ఎందుకు అని ఆలోచించే విచక్షణ కొనుగోలుదార్లకి లేనప్పుడు అమ్ముకునేవాడిని తప్పుపట్టి ప్రయోజనమేంటి? బరాబర్ మసిపూసి మారేడుకాయ చేస్తాడు. ఏ మాట కామాటే చెప్పుకోవాలి.. అతిశయోక్తులతో అదరగొట్టి ఎర వేస్తున్నాడే గానీ పాపం కత్తిచూపి కొనమని బెదిరించడం లేదుగా. చూడబోతే మోసపోవడమే మన జన్మహక్కులా వుంది. జర్రంత సోచాయించుండ్రి.

*

సీరియల్

తెలుగుగడ్డ

గొల్లపూడి నారాయణరావు

గతవారం

తెలుగుగడ్డ ప్రాంతమంతా తుపాకీమోతతో మార్మోగిపోతుంది. ప్రజానీకం ఖాన్‌సాహెబ్‌పై విరుచుకుపడుతుంది. అతడికి స్పృహతప్పుతుంది. రజాకార్లు పరుగుతీస్తారు. ఆ సాహసాన్ని కథలుకథలుగా చెప్పుకుంటారు చుట్టుపక్కల గ్రామస్థులు. కైలాసం మరణిస్తాడు. అతని జ్ఞాపకార్థం బహిరంగా సభ ఏర్పాటు చేస్తారు.

(28 వ భాగం)

"అయ్యో మడి కట్టుకోకుండానే తింటారుటండీ''

"మడీ మడీ అంటూ కిందకుదిగి కూర్చుంటే ఆ తొత్తుకొడుకులొచ్చి మీదబడితే ఏంగానూ? ఇలాగే ఈ నాలుగు రోజులు మాదిగకూడు తింటాలే"

"అయ్యయ్యో, ఏం మాటలవీ?"

"బతికుంటే బలుసాకు తిని బతకమన్నారు. ఇప్పుడెలాగయినా బయటపడితే మైలకూడు తిన్నందుకు ఉపశాంతి చేయించుకుంటాను" అన్నాడు.

అతడు మొండి పట్టుదల వదలడని ఆమె నిర్ణయించుకుంది. ఆమె భోజనం పెట్టుకుని వచ్చి భర్తకు అందించింది.

* * *

అప్పుడే స్నానంచేసి వచ్చిన ప్రతాప్‌రెడ్డి ధోవతి కట్టుకుంటున్నాడు. సమీపంలోనే నిలబడిఉన్న అఖిలాండం భర్తను మందలించింది.

"మీతో ఎట్లా? ఇప్పుడు టైమెంత అయిందో తెలుసా?" అందామె.

అతడు భార్యవైపు చూసి నవ్వాడు. "ఇప్పుడు పగలు పన్నెండు గంటలయింది" అన్నాడు.

"పన్నెండు గంటలకా ప్రతిరోజూ భోజనం?"

"నేనేం చేయను అఖిలా? అక్కడికీ త్వరగానే బయలుదేరి వస్తున్నాను"

"చాల్లెద్దురూ. అమ్మ అన్నట్టూఉంది, మీరు చేసినట్లూ ఉంది"

"అయినా నా భోజనంతో మీ అమ్మకెందుకూ? ఆకలి అయ్యేది నాకు గదా?" అంటూ అతడు నవ్వాడు.

"మీకేం పోయింది? ఎటొచ్చి మధ్యనాకు...." అంది.

అతడామె ముఖంలోకి చూశాడు. ఆమె కళ్ళవెంట నీరు తిరగడం కనిపించింది. విస్తుపోయాడు. "ఏమిటిలా, ఇప్పుడు నేనేమన్నానని కంటనీరు పెడుతున్నావు" అన్నాడు.

ఆమె పమిటతో కళ్లు తుడుచుకుంది. "ఏమీ లేదులెండి. భోజనానికి పదండి" అంది.

అతడామె వీపుపై చేయివేసి నిమురుతూ తన పక్కనే కూర్చుండబెట్టుకున్నాడు. "అఖిలా నువ్వు కంటనీరు పెట్టిన కారణమేమిటో చెప్పవూ?" అన్నాడు అనునయిస్తూ.

"మీరిలా తిరగడం మా అమ్మకిష్టంలేదండీ" అందామె భర్త ముఖంలోకి చూస్తూ.

ప్రతాప్ ఆశ్చర్యంగా చూస్తున్నాడు. ఆమె అతడి ముంగురులను సరిదిద్దుతూ "అమ్మ మాటలకు ఏమొచ్చెలెండి. అయినా వేళకు అన్నంలేకా, నీళ్లలేకా ఎందుకొచ్చిన తిరుగుడు చెప్పండి?" అంది.

"ఇన్ని రోజులనుండి నాకీ విషయం ఎందుకు చెప్పలేదు అఖిలా?"

"మీరే దారికొస్తారని అనుకున్నాను"

"ఇప్పుడు దారి తప్పి నడుస్తున్నాని నీ అభిప్రాయమా?"

"మీరిలా మాట్లాడతారని నాకు తెలుసు. అందుకే ఈ విషయం ఇన్ని రోజులనుండి మీతో చెప్పలేదు"

"చదువుకున్నదానవు.. సంగంలో చేరావుగదా? నీవు ఇలా మాట్లాడటం బాగుండలేదు"

''నంగంలో మీరు చేరమంటేనే గదా చేరాను''

"సరే ఎవరు చేరమంటేనేంలే చేరావు. ఇక్కడ మహిళాసంఘ సెక్రటరీవి. అలాంటప్పుడు నీవు సంగం కార్యకలాపాలకు వ్యతిరేకంగా మాట్లాడగూడదు"

"అబ్బబ్బా. ఇప్పుడు నేనేం మాట్లాడాను? అమ్మ ఇలా అంటుందని చెప్పాను"

"ఆమెకేం తెలుసును? పరిస్థితులన్నింటినీ ఆమెకు వివరంగా బోధ వ డేట్లుగా మనం చెప్పాలి''

"ఆ చెప్పేది ఏమిటో మీరే చెప్పండి. ఆమెకు నచ్చజెప్పటం నాచేత కాదు"

"నేను చెప్పడానికి మీ అమ్మ నాతో మాట్లాడదుగదా? ఎట్లా చెప్పమంటావు"

ఆమె నవ్వింది. "మీరు గోడ ఇవతల ఉండండి. మా అమ్మ గోడవతల ఉంటుంది. మీ ఇద్దరికీ మధ్యఉన్న గోడతో మీ గొడవంతా చెప్పుకోండి" అంది.

ప్రతాప్ కూడా నవ్వాడు. "అమ్మో- అఖిలా, నువ్వూ మాటలు నేర్చావూ?" అని ఆమె బుగ్గలపై గభాలున ముద్దుపెట్టుకుని వదిలాడు.

"అబ్బా పోదురు" అందామె. బుగ్గపై చేయిపెట్టి నిమురుకుంది. ఆమె చిరుకోపాన్ని నటించింది.

అతడు చిరునవ్వు నవ్వాడు.

ఆమె అతడి భుజాలపై చేతులు వేసింది. ప్రేమ దృక్కులతో చూసింది. "మీరు నా మాట వినరూ?" అంది.

ఆమె స్పర్శతో అతడు పూర్తిగా మైకంలో పడిపోయాడు. అతడి చూపులు ఆమె అవయవాల వైపుకు గుచ్చి చూస్తున్నాయి. అతడి చేతులు ఆమె తనువంతటిని నిమురుతున్నాయి. "అఖిలా నీవు నా భార్యవు. నీవు తప్ప అధికంగా ప్రేమించే వస్తువు నాకీ ప్రపంచంలో మరేమీ లేదు. నీవు నా ప్రాణానివి. నీవు న్యాయంగా ఆలోచించి ఏది చెప్పినా వింటాను. చెప్పు అఖిలా" అన్నాడు.

అతడి మాటలలోని తీయదనానికి ఆమె పూర్తిగా వివశమైపోయిఇది. అతడి ఎదరొమ్ములపై తలవాల్చి "మీరు నా మాట వింటారా? తప్పకుండా వింటారా?" అంది.

"తప్పకుండా నీవు ఏది చెప్పినా అంగీకరిస్తాను. కాని ఒక్కమాట. ప్రస్తుతం మనదేశం రజాకారుల ఇనుప పాదాల కిందపడి నలిగిపోతోంది. రజాకారుల దౌర్జన్యాలు, దోపిడీలు, గృహ దహనాలు, మానభంగాలతో తెలుగు గ్రామాలన్నీ అల్లకల్లోలమయిపోతున్నాయి. వేలాది ప్రజలు ఇళ్లు, వాకిళ్లు వదలి పొలాలపై చెట్టుకొక్కడిగా పరారిలో ఉన్నారు. ఇంతవరకు సంగంలో పనిచేసిన నేను తీరా ఉద్యమం తీవ్రస్థాయినందుకునే సమయంలో సంగాన్ని వదిలి ఇంట్లో కూర్చోవడం చేతకానితనమనిపిస్తుంది. అదీగాక ప్రతాప్ పిరికివాడని కూడా అంటారు. ఇవన్నీ బాగా ఆలోచించి చెప్పు. నీ మాటను జవదాటను" అన్నాడతను.

"చెప్తానులెండి. ముందు మీరు భోజనానికి లేవండి"

"నీ నిర్ణయం చెప్పు. తర్వాత భోజనం"

"అంత త్వరపడితే ఎలా? ఆలోచించుకోవద్దూ?"

"ఆలస్యమయితే మళ్లీ మీ అమ్మ నిన్ను తిరగదీస్తుందేమోనని నా భయం"

ఆమె నవ్వి "మీరు మా అమ్మనంటారేమండి? ఇవన్నీ తనకేం తెలుసును, ఒట్టి అమాయకురాలు. మనిద్దరం ఇంటిపట్టునే సుఖంగా ఉండాలని కోరుకుంటుంది"

"అదీ నిజమే. నీవన్నట్టు మీ అమ్మకు ప్రపంచ వ్యవహారాలేమీ తెలియవు. కానీ నీ ఇష్టం ఏమిటో తెలుపు మరీ"

ఆమె నవ్వింది. "మీ ఇష్టమే నా ఇష్టం" అంది.

ఆ మరుక్షణమే అతడామెను తనివితీరా కౌగిలించుకున్నాడు. ముద్దాడాడు. "అఖిలా ఇంకేదో విధంగా చెప్తావని ఇందాకటి నుంచి భయపడుతున్నాను. నిజంగా పదినోళ్లతో పొగడవలసినదానవు నీవు" అన్నాడు.

"సరేలెండి, భోజనానికి పదండి"

"ఊ.. పద" అన్నాడు ప్రతాప్‌రెడ్డి.



ఇద్దరూ భోజనాల గదికి వెళ్లారు. ప్రతాప్ పీటపై కూర్చున్నాడు. ఆమె వడ్డిస్తోంది.

"చూడండి, ఎందుకో ఈమధ్య ఊరికే భయమవుతోందండీ" అంది.

"భయమెందుకూ? మధ్యమధ్య వచ్చి చూసి వెళ్తుంటానుగదా?" అన్నాడతను.

ఆమె తెల్లమొగం వేసి "ఇప్పుడు మీరెక్కడికెళ్తున్నారు?" అంది.

"జైత్రయాత్రకు" అన్నాడతను.

ఆమె నిర్వీణ్ణురాలై చూస్తూ కూర్చుంది.

✻✻✻

బీడులో ఎడ్లను మేపుకుని అప్పుడే ఇంటికి వచ్చాడు పెద్దిరెడ్డి. అతడు ఇంట్లో అడుగు పెడుతుండేసరికల్లా యాదవరెడ్డి ఎక్కడికో ప్రయాణ సన్నాహాలలో ఉండడం కనిపించింది.

"ఎక్కడికిరా బయల్దేరుతున్నావు?" అనడిగాడు.

"జైత్రయాత్రకయ్యా" అన్నాడు యాదవ. తండ్రి అరుస్తాడేమోనని లోలోపల భయపడుతున్నాడతడు.

"నీ ముఖంమీద యాత్తర. జైత్రయాత్తర ఏందిరా? ఇంటిదగ్గర గొడ్డూ గోదా వదిలిపెట్టి?"

"అదిగాదయ్యా..."

మధ్యనే అందుకున్నాడు పెద్దిరెడ్డి. "నీ ముఖం ఏం కాదూ? ఇల్లు వదిలిపెట్టి పోవడానికి వీల్లేదు. సంగం చేసుకుంటే ఇంటి దగ్గరే ఉండి చేసుకోండి, తెలిసిందా?" అన్నాడు. ఇంతలో లోపలినుండి మహాలక్ష్మమ్మ వచ్చింది. భర్త కొడుకును మందలించడం విని ఆమె కలిగించుకుంది. "అదేంటయ్యా? మాట మాట్లాడితే మొఖం మొఖం అంటావు? ఇంకా వాణ్ణి చిన్న పిల్లాణ్ణి గద్దించినట్లే గద్దిస్తుంటివి. నలుగురిలోకి వస్తూ పోతూ ఉన్నాడాయె, మర్యాదగా మాట్లాడలేవూ?" అందామె.

భార్యవైపుకు ఉరిమి చూశాడు పెద్దిరెడ్డి, "కొడుకు వైపున వత్తాసు వస్తుండావా? ఛీఛీ ఈ సంసారం ఎట్లాపోతే నాదేంపోయింది? ఈ చేనూ చెట్లూ, గొడ్డూ గోదా బాదరబందీ అంతా చూడడం నావల్ల కాదు. కృష్ణా రామా అంటూ మంచం కుక్కిలో కూర్చుంటాను. మీ తల్లీకొడుకూ ఎట్లాగయినా చేసుకోండి" అంటూ మంచం వాల్చుకుని కూర్చున్నాడు.

"అదిగాదయ్యా మన యాదవయ్యను అందరూ కలిపి నాయకుణ్ణి చేశారట. నాయకుడైన తర్వాత ఆ వూరు, ఈ ఊరు తిరిగి రాకపోతే ఎట్లా?" అందామె.

పెద్దిరెడ్డి వెటకారంగా నవ్వాడు. "ఈయనగారు నాయకుడా? సరే బాగుంది. ఇంటిదగ్గర అమ్మా అయ్యను ఏడిపించి నాయకుడవుతాడట? ఛీ- సిగ్గులేకపోతే సరి" అన్నాడు.

ఆయన మాటలకు యాదవరెడ్డి నవ్వుతూ నిల్చున్నాడు. తిరిగి పెద్దిరెడ్డి కలిగించుకున్నాడు. "ఒరెయ్ యాదవా, నేను పెద్దవాణ్ణి చెబుతున్నాను. బాగా ఆలోచించుకో. ఎద్దు ముడ్డిపొడుచుకునే ముండాకొడుకులం మనకీ వేషాలన్నీ ఎందుకూ? నాయకులం కావడం ఎందుకూ? ఇందులో ఒరిగేదేమీ లేదు. ఒళ్లునష్టం, ఇల్లు నష్టం. ఇవ్వాళ చెడిపోయిన సంసారం రేపు బాగుపడమంటే పడదు. ఇప్పుడేమో చేలన్నీ పంటమీదనున్నాయి. రోజులన్నీ హడావుడిగా ఉన్నాయి. నేను కదలలేని వాణ్ణి" అన్నాడు.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్

కె శివలీల

అమ్మో... డైటింగా!

"వావ్... రెండు నెలల కిందట ఎలా ఉన్నావో... ఇప్పుడూ అలానే ఉన్నావే"

"ఇన్నాళ్లు ఇంట్లో ఉండి కూడా అస్సలు బరువే పెరగలేదు... చాలా చక్కగా మెయిన్‌టెయిన్ చేసింది కదే"

"డైటింగ్ చేయడమంటే నిన్ను చూసే నేర్చుకోవాలి..."

బాలెన్స్‌డ్ డైట్ చేస్తున్నారా? అయితే ఈ మాటలన్నీ సుపరిచితమే. ఆ పరిసరాల్లో మీరూ ఉన్నారనుకోండి. అప్పుడు మీకేమనిపిస్తుంది. "నన్నూ ఇలా పొగిడితే బాగుండు" అనేనా. అచ్చంగా ఇలాగే జయకూ అనిపించిందట. అలా అనిపించిందే ఆలస్యం... డైటింగ్ మొదలెట్టేసింది. అంతా బాగానే ఉందిగానీ... ఓ చిన్న సందేహం... సడన్‌గా అలా అన్నం తగ్గించేస్తే మమ్మీడాడీలేమీ అనలేదా? నేనూ అదే అడిగా... "హాస్టల్లో ఉంటున్నాను కదా... అందుకే విషయం సీక్రెట్‌గా ఉంచాను. స్లిమ్‌గా తయారై సడెన్‌సర్‌ప్రైజ్ ఇవ్వాలనుకున్నా" అంటోందీ ఎంసిఏ విద్యార్థిని. 'వావ్... ట్వంటీ ఫస్ట్ సెంచరీ గాళ్' అంటే అలా ఉండాలి మరి అని నిర్ధారణకొచ్చేస్తున్నారా... ఆగండాగండి... హాస్టల్లో అమ్మానాన్నలుండరు... సరే మరి వార్డెన్స్, అసిస్టెంట్ కుక్స్ ఉంటారుగా... వారినెలా ఎదుర్కొంది? ఆమె చేపట్టిన డైటింగ్ ఎలాంటి పరిణామాలకు దారితీసింది? తెలుసుకోవాలంటే జయ అనుభవం ఆమె మాటల్లోనే....

ఉదయం 7.30... హాస్టల్ మెస్...

"జయా... బ్రేక్ ఫాస్ట్ తీసుకోలేదేంటి" వార్డెన్ కంచుకంఠంతో ప్రశ్నించారు.

శుభమా అంటూ ఈ రోజే డైటింగ్ ప్రారంభిస్తుంటే ఈవిడ చెత్త ప్రశ్నలొకటీ అని మనసులో తిట్టుకుంటూ "పాలు చాలు మామ్" అన్నాను.

ప్రశ్నార్థకంగా చూస్తున్న ఆమె చూపుల దాడికి తట్టుకోలేక... "డై...టిం...గ్..." అంటూ నసిగాను. "నీకూ ఆ డైటింగ్ దెయ్యం పట్టిందా? నువ్వు ఉండాల్సినంత బరువే ఉన్నావు. పిచ్చి పిచ్చి వేషాలు వేయకు జయా. ఆరోగ్యం పాడైతే, ఎవరు బాధ్యత వహిస్తారు చెప్పు....." ఏదేదో చెబుతూనే ఉన్నారు వార్డెన్. భరించక తప్పదుగా. "రేపట్నించీ తింటానండీ..." ఆ రోజెలాగో తప్పించుకున్నా. అంటే మరుసటిరోజు నుండీ నిజంగానే తిన్నావా? "అంతలేదు. వార్డెన్ ఉందో లేదో స్నేహితుల ద్వారా తెలుసుకోవడం. ఆమె లేని టైం చూసుకుని మెస్సుకెళ్లడం" ఎంత తెలివి అనుకుంటున్నారా? అప్పుడే ఏమైంది...

మధ్యాహ్నం... 1.30గంటలు... అది లంచ్ టైం...

"ఆ... చాల్చాలు..." అన్నంపెడుతున్న అసిస్టెంట్ కుక్‌ను వారించా... "గింతనే చాలా...నిన్న మొన్నటి దాంక బాగనే తింటుంటివి గదా" అనుమానంగా చూస్తూ అడుగుతోందావిడ. "పన్జూసుకొని వెళ్లొచ్చుగా. అందరి వివరాలూ కావాలి" విసుక్కుంటూ అక్కడ్నించి కదిలాను. అప్పుడే వినిపించాయా మాటలు... "ఇంతకు ముందు బాగుంటుండె అక్కా ఏమైందో ఏమో గీ బిడ్డకు అస్సలు తింటనే లేదు. కారణమడుతుంటే కసిరిస్తుంది" అంది ఆవిడ. "అంతే అక్కా బిడ్డలు, ఒక ఏజ్ వచ్చినాంక గిట్లనే తయారైతారు. పెండ్లి మీంద దిగులేమో" మరో ఆమె సమాధాన పర్చింది.

ఓర్నాయనో...

స్లిమ్‌గా ఉండాలని డైటింగ్ చేస్తుంటే... వీళ్లేంటి ఇలా మాట్లాడుతున్నారు అనుకుంటూ డైనింగ్ టేబిల్ వైపుకు నడిచాను.

వాళ్లమాటలే చెవుల్లో గింగురుమంటున్నాయి. రూంకొచ్చాను. అద్దంముందు నిల్చున్నాను. డైటింగ్ తాలూకు ఛాయలు ప్రతిబింబిస్తున్నాయి మొహంలో... ఏంటీ నేనప్పుడే ఒక ఏజ్‌కు వచ్చేశానా? నాకు పెళ్లిగురించి దిగులా? ఆలోచిస్తున్నాను. "ఆలోచించిందా... ఇంకేముంది. డైటింగ్‌కు గుడ్‌బై చెప్పేనుంటుంది'' అనుకుంటున్నారా? అదేం కాదు. "ఛ...ఛ... అయినా వాళ్ల మాటలు పట్టించుకుని డైటింగ్ మానేయడమా? నెవర్... ఒక నిర్ణయం తీసుకున్నాక వెనుకడుగేసే ప్రసక్తేలేదు" అనుకున్నాను.

కొద్ది రోజుల తర్వాత...

''జయా విజిటర్స్...''

అనౌన్స్‌మెంట్ విన్న నేను విజిటర్స్ రూమువైపు పరుగుతీశాను.

"హాయ్ అన్నయ్యా... బాగున్నావా..."

"నా సంగతి సరేగానీ... నువ్వేంటే ఇలా చిక్కిపోయావు"

"ఆ ఏంలేదన్నయ్యా" అన్నాను. అసలు విషయం చెప్పాననుకోండి, అమ్మో ఇంకేమన్నా ఉందా... మా అమ్మానాన్నలకు చెబుతాడు. "సినిమాల పైత్యం బాగా తలకెక్కిందే నీకు" అంటూ వాళ్లు ఫోన్లమీద ఫోన్లు చేసి క్లాసు పీకుతారు. అందుకే మా స్నేహితుల దగ్గర ముందే ప్రామిస్ తీసుకున్నా ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ సంగతి లీక్ చేయొద్దని.

రెండ్రోజుల తర్వాత...

"జయా ఫోన్‌కాల్..."

"ఏడుకూడా అవ్వలేదు. ఇంతపొద్దున్నే నాకు ఫోన్‌చేసేవారెవరబ్బా"అనుకుంటూ రిసీవర్ అందుకున్నాను.

"... అమ్మా... ప్లీజ్ నేను చెప్పేది కాస్త ..." నా మాటలు పూర్తికాకముందే ఫోన్ కట్టయింది. ఏడుపొక్కటే తక్కువైంది. అసలు సంగతేంటంటే... నాకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారట. వెంటనే బయల్దేరి రావాలట. ఇదంతా మా అన్నయ్యగాడి పనే అయ్యుంటుంది. వాడే చెప్పుంటాడు నేను పెళ్లి దిగులుతోనే చిక్కిపోయానని. అందుకే మా డాడీవాళ్లు ఇంత సడన్‌గా నిర్ణయం తీసుకున్నారు. నేను వాళ్లను సర్‌ప్రైజ్ చేద్దామనుకుంటే... వాళ్లే నాకు పెద్ద షాకిచ్చారు. ఛ, ఛ... ముందే మమ్మీడాడీలకు ఓ మాట చెబితే సరిపోయేది. ఈ సీన్ క్రియేట్ కాకపోయేదిగా... అనుకుంటోంది జయ. నిజమేకదా మరి.

✻

సినిమా కబుర్లు

చందు

అహాన్ని ఆత్మ విశ్వాసంగా మలిచాడు

రంగనాథ్
చెప్తోన్న కబుర్లు...

భవితకు పునాది వేసిన బాల్యం దాని తాలూకు తీపి జ్ఞాపకాలను అనంతంగా మిగిల్చిపోయింది.

ఇక యవ్వనంలోకి నడిపించే టీనేజ్‌లో ఎక్కువగా ప్రభావం చూపేవి స్నేహాలు. విజయవంతమైన జీవితం పట్ల సరైన అవగాహన ఉండని వయస్సది. ఆ వయసులో తారసపడే స్నేహితులు మంచి అవగాహనకు తోడ్పడే వారిగా ఉండాలే తప్ప తప్పుడుదార్లు చూపే వారిగా ఉండకూడదు.

నాకు తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు 'నంద' అనే ఒక స్నేహితుడు లభించాడు. చదువులో, ఆట పాటల్లో ప్రతిభగల్గినవాడు. ఆ లక్షణాలే ఆకర్షించి నన్ను అతనికి స్నేహితుణ్ణి చేశాయి. అతనికి నేనేగాక చాలా మంది స్నేహితులుండేవారు. కానీ నాకు మాత్రం అతనొక్కడే స్నేహితుడు. ఆనాటి నుండి ఈనాటి వరకు కూడా. అతను నా కుంటుంబానికి ఆప్తుడు. అతను నా ప్రవర్తనలోని తప్పొప్పులను ఎత్తిచూపి సరిదిద్దేవాడు. నాలో ఏదైనా అహం ఉన్నదంటే దాన్ని ఆత్మ విశ్వాసంగా మలచేవాడు. అలాంటి మిత్రుడు ప్రతివారికీ ఒక్కరైనా ఉండడం అదృష్టమే.

శారీరకమైన ప్రమాదాలు రెండు తప్పాయి

యవ్వనంలో రెండు ప్రమాదాలున్నాయి. ఒకటి శారీరకమైనది. రెండవది మానసికమైనది. యవ్వనం సాహసాల వైపు మొగ్గుచూపుతుంది. ముఖ్యంగా మోటారు సైకిళ్ళు, కార్లు నడవడంలోనూ... దీపావళినాడు సాహసపూరితంగా, ప్రమాదభరితంగా మందుగుండు సామాగ్రి పేల్చడంలోనూ... ఆవేశాలకు ఒగ్గి ప్రాణాంతకమైన పందాలకు ఉపక్రమించడం లాంటివి. భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని ఇట్లాంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలి.

రెండవది ప్రేమ వ్యవహారం. మొదటిరకం ప్రమాదాలు నాకు రెండు తప్పాయి. బావిలో ఈదుతూ మా తమ్ముణ్ణి కాపాడబోయి నేనూ మునిగిపోయాను. మూడవ మనిషి ఉండడం వల్ల ఇద్దరం బతికి బయటపడ్డాం. ఒకసారి తిరుపతిలో సినిమా చూసి రైల్వే స్టేషన్‌కి వచ్చాను. ట్రైన్ కదిలిపోతుంటే టిక్కెట్ కొనకుండా ఎక్కేశాను. రేణిగుంట స్టేషన్‌లో దిగాలి. ఫ్లాట్‌ఫారంలోకి ట్రైన్ ఎంటర్ అయింది. టిక్కెట్ కలెక్టర్ ఎక్కడ పట్టుకుంటాడో అని ట్రైన్ కదులు తుండగా దిగే శాను. కాలు జారింది. డోర్ హ్యాండిల్ అదృష్టవశాత్తూ చేతికి దొరికింది. లేకపోతే బండి కిందకు దొర్లిపోయేవాడిని.

ఆత్మహత్యపై మనసు పడ్డాను. కానీ...

ఇక మానసిక ప్రమాదాల విషయంకొస్తే నేనూ ఒక అమ్మాయితో ప్రేమలో పడ్డాను. కానీ ఈ ప్రేమ వ్యవహారం నటుడ్ని కావాలనుకున్న నా లక్ష్యానికి అడ్డుపడుతుందని ఆలోచించి వదులుకున్నాను. యవ్వనంలో ఇంకొక గండం కూడా ఉంది. మానసిక ఒత్తిడి, ఆందోళన. పి.యు.సి పాసయ్యాక రెండేళ్ళపాటు ఇంట్లో ఖాళీగా ఉన్నాను. ఉన్న ఒక్క స్నేహితుడూ ఎయిర్‌ఫోర్స్‌లో చేరి పోయాడు. ఒంటరితనంతో ఓసారి ఆత్మహత్య మీద మనసు పడ్డాను. కానీ నా జీవిత లక్ష్యం గుర్తొచ్చి ఆ గండం కూడా తప్పిపోయింది.

నటుడవుతానన్న ఆత్మ విశ్వాసం పోలేదు

చదువు సంధ్యలు ముగించుకుని జీవితంలోకి అడుగుపెట్టే సమయంలో ఆర్థికంగా గానీ, ఇతరత్రా గానీ ఎదురయ్యే పరిస్థితులు జీవితం మీద ప్రభావం చూపుతాయి. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, చదువు మానేసి టిక్కెట్ కలెక్టర్‌గా రైల్వేస్‌లో జాయిన్ అయ్యాను. సినిమా నటుడ్ని కావాలని కూర్చుంటే ఈ ఉద్యోగం కూడా దొరకదని ముందు జాగ్రత్తగా అందులో చేరిపోయాను. కానీ ఎప్పటికైనా నటుడునవుతానన్న ఆత్మ విశ్వాసం నాకు పోలేదు. ఏడేళ్లపాటు ఆ ఉద్యోగం చేశాను. ఉద్యోగం చేస్తూనే సొంతంగా వీణాపాణి ఆర్ట్ థియేటర్స్ అనే సంస్థను స్థాపించి దర్శకత్వ బాధ్యతని నిర్వహిస్తూ, నటిస్తూ కొన్ని నాటికలు వేశాను. నేను మొట్టమొదట నటుడిగా స్టేజ్ ఎక్కింది నా ఎనిమిదవ ఏట. స్కూల్లో ఏసుక్రీస్తు నాటకంలో హేరోద్ రాజు పాత్ర పోషించాను. ఇంగ్లీష్ సినిమాలు ఎక్కువగా చూడ్డం వల్ల ఆ నటులు అనుసరించే ప్రవర్తనా శైలిని అలవరచుకున్నాను. 1968లో నాకు వివాహమైంది. అప్పుడు నా వయసు 22 ఏళ్ళు. 1971 కల్లా ఇద్దరాడపిల్లలు, ఒక అబ్బాయి కలిగారు.

సోలో హీరోగా నటించిన ఏచిత్రమూ అట్టర్ ఫ్లాప్ కాలేదు

యాదృచ్ఛికంగా బాపుగారు దర్శకత్వం వహించిన 'బుద్ధిమంతుడు' చిత్రంలో 'టాటా... వీడ్కోలు...' అన్న పాటలో ఆర్కెస్ట్రాలో ఒకడిగా పాల్గొన్నాను. తర్వాత ప్రయత్నపూర్వకంగా సావిత్రిగారు దర్శకత్వం వహించిన 'వింత సంసారం' చిత్రంలో ఏడిద నాగేశ్వరరావుగారితో యాంటీ కరప్షన్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఒక డైలాగ్ చెప్పాను. ఆ చిత్రానికి దాసరి నారాయణరావుగారు కో డైరెక్టర్. 1973లో కీ॥శే॥ బండారు గిరిబాబుగారు 'చందన' చిత్రం ద్వారా నన్ను హీరోగా పరిచయం చేశారు. అప్పట్నించి 1981 వరకు దాదాపు 60 చిత్రాల్లో హీరోగా నటించాను. రామారావు, నాగేశ్వరరావు గార్లతో నటించిన దాదాపు అందరు హీరోయిన్లతో నటించాను. నేను సోలో హీరోగా నటించిన ఏ చిత్రమూ అట్టర్ ఫ్లాప్ కాలేదు.

(ఇంకా వుంది)



ఎక్కడున్నాయో ఏంటో!

హాయ్ బుజ్జాయిలూ... కింద బోలెడన్ని కుందేళ్లున్నాయికదూ. వాటిలో ఐదింటికి మూడు చెవులు, ఐదింటికి ఒక్క చెవ్వు వున్నాయి. అవి ఎక్కడెక్కడ వున్నాయో గుర్తించి సున్నా చుట్టండే.



వేటగాడి చేత చిక్కిన ఆవులెన్నో!

కిందికి చేరడం ఎలాగబ్బా!

మిస్సయిన వాటిని గియ్యండే



నేనెవరినో చెప్పండి?



ఎవరి కొమ్ములు ఏవి?



మమ్మల్ని అక్షరాల్లో గుర్తించగలరా!

K	S	T	X	A	B	E	F	E	S	K	O
P	A	O	Y	C	D	S	A	U	C	E	R
C	U	P	Z	S	K	C	H	T	V	M	V
L	C	I	S	P	E	K	Z	K	L	M	N
T	E	A	P	O	T	Z	F	S	T	U	V
M	P	T	Y	O	T	Q	O	C	H	T	K
S	A	Z	U	N	L	P	R	L	M	N	O
T	N	L	M	N	E	O	K	N	I	F	E
A	I	H	P	Q	X	Y	Z	D	B	X	Z
J	B	G	O	U	V	W	A	N	P	Q	S
K	F	C	N	S	Q	D	L	M	C	T	M
E	L	M	D	T	R	S	U	T	V	O	A

హాయ్ చిన్నారులూ... మేమర్రా! అర్రె... ఇటు పిలుస్తుంటే అటెటో చూస్తున్నారే. మేము పై బొమ్మలో వున్నాం. మమ్మల్ని బ్రేక్‌ఫాస్ట్ చేసేటప్పుడు ఉపయోగిస్తుంటారు. కాకపోతే మా పేర్లు మాత్రం పక్కనే అక్షరాల్లో వున్నాయి. మీరు వాటిని గుర్తించి సున్నా చుట్టాలి. మరి ప్రయత్నించండి.

వేటగాడి చేతిలో చిక్కిన అవులెన్నో! ఆరు ఆవులు. **ఎవరి కొమ్ములు ఏవి?** ఎడమవైపు జింకవి 2,4 కొమ్ములు. కుడివైపు జింకవి 1,3 కొమ్ములు. **మమ్మల్ని అక్షరాల్లో గుర్తించగలరా?** cup, teapot, saucer, kettle, saucepan, spoon, fork, knife. **నేనెవరినో చెప్పండి?** సింహం.

జ వా బు లు

ఏ ఆకారం ఎక్కడుంది?

నేస్తాలూ... ఇక్కడో చిన్నారి ఎంచక్కా టిఫిన్ చేస్తోందికదూ. అసలు విషయం ఏంటంటే... పైన కొన్ని ఆకారాలు వున్నాయి. అవి చిన్నారి టిఫిన్ తింటున్న బొమ్మలో వున్నాయి. మీరు వాటిని గుర్తించి సున్నా చుట్టాలి. మరి పెన్నో పెన్సిలో తీసుకోండీ....

అట్టమీది కథ

అంతా ఆంగ్లమ(మా)యం

వనగంటి నవీన్ కుమార్

ప్రపపంచీకరణ నేపథ్యంలో ఇంగ్లీష్ భాష ఓ ఆడంబరంగా కాకుండా అవసరంగా మారింది. పలు దేశాల్లో ప్రజలు ఓ విదేశీ భాషతోపాటు ఇంగ్లీష్ భాషను నేర్వడంలో తలమునకలవుతున్నారు. చైనాలో 2008లో జరగనున్న ఒలంపిక్స్ క్రీడల సంబరాలు ప్రారంభమయ్యేనాటికి ఆ నిర్వాహకులంతా తమ ప్రభుత్వం సూచించే 250 ఇంగ్లీష్ వాక్య నిర్మాణాలు నేర్చుకోకపోతే ఆ తర్వాత వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని చైనా ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. 2025 వచ్చేసరికి ప్రపంచంలో యాభై శాతం ప్రజలకు ఇంగ్లీష్ వచ్చి ఉంటుందని అంచనాలు చెబుతున్నాయంటే ఇంగ్లీష్ భాష ప్రాధాన్యత ఎలాంటిదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

'అ' అంటే అమ్మ
'ఆ' అంటే ఆంగ్ల భాష

❋ ❋ ❋

ప్రమోద్ హ్యుమానిటీస్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేట్. ఈమధ్యే ఓ బహుళజాతి కంపెనీలో కంప్యూటర్ ప్రోగ్రామర్ ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకెళ్లాడు. సాంకేతిక నైపుణ్యాలు, విషయ అవగాహన, తదితర అంశాల్లో సులభంగానే నెగ్గాడు. గ్రూప్ డిస్కషన్ అంశంలో ఇంగ్లీషులో మాట్లాడవలసిరాగా "మ్.... యూసీ.... మ్.... ఐమీన్... మ్... యాక్చువల్లీ..." అంటూ నీళ్లు నమిలాడు. పరిశీలకులకు విషయం అర్థమైంది. ఇంగ్లీషులో మాట్లాడడం నేర్చుకోమని సూచించి వేణుమాధవ్‌ను వెనక్కి పంపించేశారు.

❋ ❋ ❋

రమణి ఓ గ్లోబల్ స్కూల్లో ఇంగ్లీష్ టీచరుగా పనిచేస్తోంది. వాళ్ల స్కూలు విద్యార్థులకు చదువంతా ఏసీ గదుల్లోనే కొనసాగుతుంది. వసతులు, హంగులు, ఆర్భాటాలకు ఆ పాఠశాలలో కొదవేమీ లేదు. గ్లోబల్ స్టాండర్డ్స్ తప్ప. టీచర్లంతా ఇంగ్లీషులో గలగలా మాట్లాడతారు. కానీ సమస్య ఏంటంటే వాళ్ళు మాట్లాడేది నాణ్యత గల ఇంగ్లీష్ భాషా లేదా అనేది ఇంగ్లీష్ బాగా తెలిసిన వారికే అర్థమవుతుంది. 'కజిన్ బ్రదర్', 'వన్నాఫ్ మై ఫ్రెండ్', 'ఐహేవ్ సీన్ దిస్ మూవీ ఎస్టర్‌డే ఇట్‌సెల్ఫ్', 'ఐయామ్ హేవింగ్ టూ బ్రదర్స్ ఓన్లీ' వంటి గో..ప్ప.... ప్రయోగాలు నిత్యం వారి సంభాషణల్లో దొర్లుతుంటాయి.

❋ ❋ ❋

కృష్ణ ఓ ప్రముఖ దినపత్రికలో జర్నలిస్టు. పదమూడు సంవత్సరాల అనుభవం ఉన్న ఈయన ఆ పత్రికకు ఓ మణిహారం వంటివాడు. ఇంత అనుభవం ఉన్నప్పటికీ ఇంగ్లీష్ మాత్రం నేర్చుకోలేదు. ఇంగ్లీష్ నేర్పగలిగే ఉపాధ్యాయులు మిత్రులెందరో ఉన్నారు ఈయనకు. కానీ సమయం దొరక్క (?!) ఇంగ్లీష్ నేర్వలేకపోయాడు. ఏదైనా ఇంగ్లీష్ నేర్పే సంస్థకు వెళ్దామనుకున్నా కుటుంబ అవసరాలు, ఇద్దరు పిల్లల బాగోగులు, ఆఫీసు పని, ఇతర ఒత్తిళ్ళు ఇంగ్లీష్ నేర్చుకునేందుకు అడ్డంకిగా మారాయి.

❋ ❋ ❋

ఇలాంటి ఉదాహరణలు చెప్పుకుంటే పోతే అవి హనుమంతుడి తోకలా తయారవుతాయి.

ఎందుకింత మోజు?

సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ ఎక్కువైన నేటి సమాజంలో బహుళ జాతి కంపెనీ ఉద్యోగాలు ప్రభుత్వోద్యోగాలను వెక్కిరిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగంలోఉండి యావత్ సర్వీస్ కాలంలో కోటి రూపాయలు సంపాదించడం అసాధ్యం. కాని బహుళ జాతి సంస్థల్లో ఉద్యోగం చేసే వ్యక్తులు కేవలం సంవత్సర కాలంలో కోటి రూపాయలు వేతనం పొందే ఉద్యోగాలు ఈమధ్య ఓ అరడజను మంది పొందినట్లు వచ్చిన వార్తలు అందరికీ గుర్తుండే ఉంటాయి. ఈ నేపథ్యంలో మనదేశంలో అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉద్యోగాలకు కూడా విలువ (వేతనపరంగా) లేకుండా పోతోంది. పైగా బహుళజాతి కంపెనీ ఉద్యోగస్తుల వేతనాలు తమకు రావడం లేదని ఎంతోమంది ప్రభుత్వ ఉన్నత ఉద్యోగులు పోటీపడి అవినీతికి పాల్పడుతన్నట్లు సర్వేలు చెబుతున్నాయి.

గణాంకాల మాటేమిటి?

ప్రపంచంలో సుమారు 58 దేశాల్లో ఇంగ్లీష్‌ను అధికార భాషగా పరిగణిస్తున్నారు. కాగా అమెరికా, కెనడా, బ్రిటన్, దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ దేశాల్లో ఇంగ్లీష్‌ను మాతృభాషగా వాడతారు. ఇంగ్లీష్ వాడకంలో భారత దేశంలో ప్రపంచంలో మూడవస్థానంలో ఉంది. మన దేశంలో దాదాపు 200 సంవత్సరాలుగా ఇంగ్లీష్ చలామణి అవుతోంది. సాంకేతిక పదాలు, మిశ్రమ పదాలు, మాండలికాలు వంటి పదాలు కలిపితే ఇంగ్లీషులో సుమారు 20 లక్షల పదాలున్నాయి. క్రీ. శ. 1564-1616 మధ్య కాలంలో జీవించిన కవి, నాటకకర్త విలియం షేక్స్‌పియర్‌కు 18-20 వేల పదాలు మాత్రమే తెలుసు.

ఈయనకు తెలిసిన పదాలు ఇంకెవరికీ తెలియవు. క్రీ.శ. 1608-1674 మధ్య జీవించిన జాన్ మిల్టన్‌కు 8000 పదాలు తెలుసు. ఇతనిది రెండో స్థానం. ఎవరైనా సరే, ఎంపిక చేసిన మూడు వేల పదాలు నేర్చుకుంటే చాలు ప్రపంచమంతా తిరిగి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడి తమ భావాలను సునాయసంగా వ్యక్తీకరించవచ్చు. భారత దేశంలో ప్రతి వందమందిలో కేవలం నలుగురికే ఇంగ్లీష్ తెలుసు.

బిపిఓ, ఎంఎన్‌సిలు ఏం చూస్తాయి?

బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్‌లు, మల్టీనేషనల్ కంపెనీలు తమ వ్యాపారాన్ని పదింతలు చేయలిగే ఉద్యోగులను వేటాడి పట్టుకుంటాయి. నెలకు లక్ష రూపాయలు సంపాదించే ఉద్యోగి నుంచి కనీసం పది లక్షల రూపాయల విలువ చేసే పనిని తీసుకుంటాయి. సాంకేతిక నైపుణ్యంతోపాటు చక్కని కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులు ఈ కంపెనీలకు కావాలి. అభ్యర్థులను ఎంపిక చేసే విషయంలో వీరికి రాజీధోరణి ఉండదు. అందుకే వీరు ఇంగ్లీషులో చక్కగా మాట్లాడేవారినే కోరుకుంటారు. కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో 1200కు పైగా ఇంగ్లీష్ నేర్పే సంస్థలు ఉన్నాయంటే ఇంగ్లీష్‌పై పెరుగుతున్న ఆదరణను తెలుసుకోవచ్చు. భారత దేశంలో సంవత్సరానికి 1500 కోట్ల టర్నోవర్ కేవలం ఇంగ్లీష్ భాష నేర్చుకోవడంపై నడుస్తోంది.

వైఫల్యాలకు కారణాలేంటి?

అర్హత ఉన్నా కేవలం ఇంగ్లీష్‌లో మాట్లాడడం రాని కారణంగా అభ్యర్థులను తిరస్కరిస్తున్నాయి కంపెనీలు. మరి చాలామంది ఇంగ్లీష్ మాట్లాడే విషయంలో ఎందుకు విఫలమవుతున్నారు? మనలో అనేకమందికి ఆత్మన్యూనతా భావం ఎక్కువ. నలుగురిలో కలివిడిగా ఉండే స్వభావం మరీ తక్కువ. ఈమధ్య అమెరికాలో జరిగిన ఓ పరిశోధనలో 'లో సెల్ఫ్ ఎస్టీమ్' వల్ల భారతీయులు అందరితో కలిపోరని తేలింది. అది వారి మాటల్లో, చేతల్లో, రచనల్లో ప్రతిబింబిస్తుంది. అందుకే వారికి ఎంతో సామర్థ్యం, నైపుణ్యం ఉన్నప్పటికీ వారి రచనలకు నోబెల్ బహుమతులు రాకపోవడం, నటులకు ఆస్కార్ అవార్డులు రాకపోవడం సంభవిస్తోంది. ఇంగ్లీష్ భాషలో సహాయక క్రియలు ఉంటాయి. అవి తెలుగులో లేవు. అవి తెలీనివారికి ఇంగ్లీష్ ససేమిరా రాదు. ఇంగ్లీష్‌లో ఆర్టికల్స్ వాడతారు. తెలుగులో అవి లేవు. ఇది తెలియక మనవాళ్ళు పొరపాట్లు చేస్తారు. పైగా మనలో చాలామందికి ఇంగ్లీష్‌లో ఉండే 44 శబ్దాలు తెలియవు. ఇంగ్లీష్‌లో ప్రిపోజిషన్లు ఉంటాయి. తెలుగులో ప్రిపోజిషన్లను 'పోస్ట్‌పొజిషన్లు'గా అంటే నామవాచక, సర్వనామాల తర్వాత వాడతారు. చివరి అంశం ఏమిటంటే, ఇంగ్లీషులో వాక్య నిర్మాణం కచ్చితంగా ఉంటుంది. దీనిని 'స్ట్రిక్ట్ వర్డ్ ఆర్డర్' అంటారు. ఇది తెలుగులో ఉండదు. ఈ విషయాలు తెలియని వ్యక్తి ఇంగ్లీషులో మాట్లాడడం ఎలా ఉంటుందంటే, అరటితొక్క తిని పండును

ఎలా అంచనా వేస్తారు?

కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగం కోరే వ్యక్తి స్పోకెన్ ఇంగ్లీష్ ఎలా నేర్చుకోవాలంటే మూడు దశల్లో నేర్చుకోవచ్చు. మొదటి అంశం **Lexico Grammar** లెక్సికన్ అంటే నిఘంటువు. అర్థవంతమైన వ్యాకరణాన్ని లెక్సికో గ్రామర్ అంటాం. ఇంగ్లీష్ వ్యాకరణ రీతులు, తెలుగు వ్యాకరణ రీతులు ఒకేలా ఉండవు. ప్రతి భాష అద్వితీయమైనది. అందుకు ఇంగ్లీష్ వ్యాకరణాన్ని నేర్చుకోవడం మొదటి అంశం. రెండవ అంశం Spoken Forms. ఇంగ్లీషులో వాడే సహాయక క్రియలను మాట్లాడేటప్పుడు సౌలభ్యం కోసం కుదించి పలుకుతాం. I am అని అనకుండా I'm అని, They Have ను They've అనీ She has ను She's అనీ అంటాం. తెలుగులో లేని, ఇంగ్లీషులో మాత్రమే ఉండే ఓ **Typical Quality** ఇది. మాట్లాడే ఇంగ్లీష్ సహజంగా ధ్వనించాలంటే ఈ **Spoken Forms** వాడాలి. మూడవ అంశం **Vocabulary** (పదజాలం). అవి **Synonyms** (సమానార్థాలు), **Antonyms** (వ్యతిరేకార్థాలు), **Homonyms** (సమోచ్చరణ పదాలు), **Phrasel Verbs** (క్రియా పదసముదాయాలు), ఇంకా **Idioms** (జాతీయాలు), **Grammar** (వ్యాకరణం), (ఉచ్చారణ), వీటన్నింటిపై సమతూకంగా పట్టు సంపాదిస్తే ఇంగ్లీష్ మన సొంతమవుతుంది. కార్పొరేట్ సంస్థలైనా, మరెక్కడైనా ఇవన్నీ చూసే అభ్యర్థిని అంచనా వేస్తారు.

వంగీపురం శ్రీనాథాచార్య,
కార్పొరెట్ ట్రైనర్

చాలామంది తెలుగు మీడియం విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడకపోవడానికి అతి ముఖ్యమైన కారణాలేవని మీరు అనుకుంటున్నారు?

సాధారణంగా తెలుగు మీడియం విద్యార్థులకు ఇంగ్లీష్ అంటేనే ఏదో తెలియని భయం ఏర్పడుతుంది. కాని నాకు తెలిసి అన్నింటికంటే సులభమైన భాష ఇంగ్లీష్ మాత్రమే. భయానికి కారణం దీనిపై వారికి అవగాహన లేకపోవడమే. డిగ్రీ వరకు ఇంగ్లీష్ సబ్జెక్టును తేలికగా తీసుకుంటారు. ఉన్నత చదువులయ్యాక ఇంగ్లీష్ ప్రాధాన్యతను గుర్తిస్తారు. ముందు భయాన్ని పారద్రోలాలి. ఒక ప్రణాళిక ప్రకారం భాష నేర్చుకోవడానికి పూనుకోవాలి. ఇది సీరియస్‌గా జరగాలి. ఏదో ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్తున్నాం, వస్తుందనుకుంటే పొరపాటే. నేర్చుకునేటప్పుడు తప్పులు దొర్లడం సహజం. అలాగని మొహమాటానికి పోయి మధ్యలో వదిలేయకూడదు. ఇంగ్లీష్ బాగా మాట్లాడేవాళ్ళంతా ఇలాంటి తప్పులు చేసినవారే.

ఎం. మహేష్ కుమార్,
విద్యార్థి. యుటోపియా ఇంగ్లీష్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్,
అమీర్‌పేట్, హైదరాబాద్.

ఆంగ్ల పదజాలం పెంపొందించుకోవడానికి ఏం చేయాలి?

ఇంగ్లీష్ భాష నేర్చుకోవాలంటే మొదట వినడం, చదవడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల కొత్తకొత్త పదాలు తెలుస్తాయి. చదవడం అంటే న్యూస్ పేపర్లు, మ్యాగజైన్లు, కథలు, నవలలు ఏవైనా కావచ్చు. మూడు స్థాయిలలో పదజాలాన్ని పెంచుకోవచ్చు. మొదటి స్థాయిలో ఇంగ్లీషు తొలిసారిగా నేర్చుకునేవాళ్లు రోజుకు రెండు పదాలు నేర్చుకోవడంతో మొదలు పెట్టాలి. రెండవ స్థాయిలో రోజుకు నాలుగు పదాలు నేర్చుకోవాలి. ఈ పదాలకు సంబంధించిన **Synonyms** (సమానార్థాలు), **Antonyms** (వ్యతిరేకార్థాలు), **Homonyms** (సమోచ్చరణ పదాలు)లను డిక్షనరీని ఉపయోగించి నేర్చుకోవాలి. ఇక మూడో దశలో **Phrasel Verbs** (క్రియా పద సముదాయాలు), ఇంకా **Idioms** (జాతీయాలు) నేర్చుకోవాలి. వీటికి ముందు మంచి డిక్షనరీ మన వద్ద ఉండాలి. మార్కెట్‌లో చాలా డిక్షనరీలు లభ్యమవుతున్నాయి. మనం నేర్చుకునే స్థాయినిబట్టి వీటిని ఎంపిక చేసుకోవాలి. రాయడం, చదవడం, వినడం, మాట్లాడ్డంద్వారా భాషపై పట్టు సంపాదించవచ్చు.

సుమితా రాయ్, అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, నిజాం కాలేజి, హైదరాబాద్.

విసిరేయడంలా అన్నమాట. తన వరకు తాను మంచి ఇంగ్లీష్ మాట్లాడినట్లే అనిపిస్తుంది. ఇలాంటి వారికి అరటి పండు తినడమంటే తొక్కను తినడమనే తెలుసు. మనలో చాలామందికి ఇంగ్లీషులో ఆక్సెంట్, రిథమ్, ఇంటోనేషన్ అంటే తెలియదు. షిప్‌ను షీప్ అన్నా, ఫుల్‌ను ఫూల్ అన్నా, హిట్‌ను హీట్ అని పలికినా అర్థం అనర్థమవుతుంది. అందుకే బహుళజాతి సంస్థలు కోరేది ఏంటంటే, ఇంగ్లీషువాడిలా మాట్లాడలేకపోయినా ఫరవాలేదు, కానీ కనీసం ఇంగ్లీష్ మాట్లాడినట్లయినా వినేవాడికి అనిపించాలి. అంటే మాతృభాషా ప్రభావం మనం మాట్లాడే ఇంగ్లీష్‌లో ధ్వనించకూడదు. దీన్నే న్యూట్రల్ ఆక్సెంట్ అంటారు.

ఏం చేయాలి?

ఈరోజు 'ఎవరికి ఇంగ్లీష్ అవసరం?' అని ప్రశ్నించుకునేకన్నా 'ఎవరికి ఇంగ్లీష్ అవసరం లేదు?' అని ఎదురు ప్రశ్న వేసుకోవడం అవసరం. పిల్లలు, ఉద్యోగార్థులు, ఉపాధ్యాయులు, మీడియా జర్నలిస్టులు, పబ్లిక్ స్పీకర్లు, తల్లిదండ్రులు ఇలా అందరికీ ఇంగ్లీష్ అవసరమైంది. ఇంగ్లీష్ అవసరం రోజురోజుకీ పెరుగుతోన్న నేపథ్యంలో తెలుగు భాషను నిర్లక్ష్యం చేయడం చాలా బాధకరం. ఏ భాష అయినా వాడే వ్యక్తి సొత్తు. అలా అని ఒక భాష గొప్పది, ఇంకో భాష హీనమైనదంటూ ఉండదు. మనం ఇంగ్లీష్‌వాళ్ళ తత్వాన్ని

న్యూట్రల్ యాక్సెంట్ అంటే ఏమిటి? అమెరికన్ యాక్సెంట్‌కు, న్యూట్రల్ యాక్సెంట్‌కు తేడా ఏంటి? ఇది నేర్చుకోవడానికి ఉపకరించే ఆడియో కాసెట్లు సూచించగలరా?

న్యూట్రల్ యాక్సెంట్ అంటే మనం మాట్లాడే భాష అమెరికన్, బ్రిటన్, శ్రీలంక, సింగపూర్, చైనీస్, ఆస్ట్రేలియా దేశస్తులు అర్థం చేసుకునేలా వుండాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మనం మాట్లాడే ఇంగ్లీష్ భాష ఇంగ్లీష్ వచ్చిన ప్రతి ఒక్కరూ సులభంగా అర్థం చేసుకోగలిగితే న్యూట్రల్ యాక్సెంట్ మాట్లాడుతున్నట్లు. మా సంస్థలో అమెరికన్లు, ఆస్ట్రేలియన్లు, బ్రిటీష్‌వాళ్లు మాట్లాడే భాషను విద్యార్థులకు పరిచయం చేస్తాం. ఈ తేడాను వివరిస్తాం. తేడాను గుర్తించి అదే యాక్సెంట్‌లో మాట్లడడానికి విద్యార్థులకు శిక్షణ ఇస్తాం. న్యూట్రల్ యాక్సెంట్ నేర్చుకోవడానికి ఆడియో కాసెట్లు తప్పకుండా ఉపయోగపడతాయి. అయితే అందుకు మంచి గురువు ఉండాలి. తరువాత ఆడియో కాసెట్లు. ఉదాహరణకు: **1)English Pronounciation in use- Mark Hancock, 2)Better English Pronounciation - JD O'conor , 3)Murphy's English Grammar with CD**

డాక్టర్ జి తిరుపతి కుమార్, డైరెక్టర్, సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనింగ్, హైదరాబాద్.

ద్వేషించాం కానీ ఇంగ్లీష్ భాషను కాదు. ఏ భాషనైనా సంస్కారంతో ఆదరించి గౌరవించాలి. మంచి ఎందులో వున్నా తీసుకోవాలి. చెడు మనదైనా త్యజించాలి.

తపన తపనగానే... ఉండకూడదనుకుంటే..

మనలో చాలామందికి ఇంగ్లీషు నేర్చుకోవాలనే కోరిక ఉంటుంది. ఎన్‌డిటివి ప్రణయ్ రాయ్‌లాగా స్వచ్ఛంగా మాట్లాడాలని, లేదా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితలాగా గలగలా మాట్లాడాలని అనుకుంటారు. ఇందుగ్గానూ ఏవో చిట్కాలుండ కపోతాయా, పాటిస్తే ఆంగ్లం ధారాళంగా వచ్చేస్తుందనుకుని సమయం వృథా చేసుకుంటారు. చిట్కాల వల్ల, రాత్రికి రాత్రే ఇంగ్లీష్ రాదు. ఒకవేళ వస్తే అది ఇంగ్లీష్ భాష కాదు. భాష రావడమనేది ఇన్‌పుట్, అవుట్‌పుట్‌పై ఆధారపడి ఉంటుంది. ఒకరోజులో, వారంలో, నెలలో, సంవత్స రంలో ఎన్ని గంటలు ఇంగ్లీషు నేర్చుకోవడానికి కేటాయిస్తున్నామనేది పరీక్షించి చూసుకోవాలి. ఒక సర్వే ప్రకారం 1000 మంది ఇంగ్లీష్ నేర్చుకునేవారిలో 990 మంది సంవత్సరంలో ఐదు గంటలు కూడా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి కేటాయించ డంలేదు. ఇంగ్లీష్ నేర్చుకోవాలనే తపన సీరియస్‌గా ఉంటే రోజుకు కనీసం రెండు నుంచి మూడు గంటలపాటు క్రమం తప్పకుండా 200 గంటలు కేటాయిస్తే ఇంగ్లీష్‌లో ఒక స్థాయికి చేరవచ్చు. ఇలా చేయకుండా మనసులో, ఊహల్లో తేలియాడితే తపన తపనగానే మిగులుతుంది.

ఇన్‌పుట్ అంటే...

న్యూస్ పేపర్‌లో మనకు నచ్చిన అంశాల్ని చదవడం. రేడియో, టీవీల్లో వచ్చే న్యూస్, ఇతర కార్యక్రమాలు వినడంవల్ల పదాన్ని ఎలా ఉచ్చరిస్తున్నారో తెలుస్తుంది.

అవుట్‌పుట్ అంటే...

మాట్లాడడం, రాయడం.

ఆత్మన్యూనతా భావాన్ని వీడి, ఇంగ్లీషులో మంచి వక్తగా మారాలనుకునే వారికి మీరిచ్చే సూచనలు?

ఆత్మన్యూనతాభావం వున్నట్లయితే తాను చెప్పదలుచుకున్నవి బయటకు చెప్పలేరు. ఇందువల్ల కమ్యూనికేషన్ దెబ్బతింటుంది. దీన్ని అధిగమించాలంటే 'నేను ఈ భాషలో ప్రావీణ్యత సంపాదించుకోవడానికి పూనుకుంటాను. మిగతావాళ్లు ఏమనుకుంటారనేది పక్కనబెట్టి ప్రతిరోజూ తప్పోఒప్పో ఇంగ్లీష్ మాట్లాడడం ఒక అలవాటుగా చేసుకుంటాన'ని నిశ్చయించుకోవాలి. భాష నేర్చుకునే దశలో ఎంతటివారికైనా తప్పులు దొర్లడం సహజమనేది గుర్తించుకోవాలి. తప్పులుంటాయని వెనకాడకుండా, తప్పుల నుంచి నేర్చుకుంటూ, నేర్చుకున్నదాన్ని బాగా ఉపయోగించాలి. మా సంస్థలో ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టడానికి కావలసిన అవకాశాలను కల్పిస్తాం. దీన్ని సాధించడంలో స్వామి వివేకానంద చెప్పిన ఇన్‌స్పైరింగ్ వాక్యాలు ఎంతగానో ఉపకరిస్తాయి.

స్వామి అనుపమానంద, డైరెక్టర్, వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజెస్, హైదరాబాద్.

చదవడం, వినడం లేకుండా మాట్లాడడం, రాయడం జరగదు. అందుకని ఈ నాలుగింటి పై దృష్టిపెట్టాలి.

'భాష తెలియని చోట
బ్రతుకరణ్యపు బాట
మూగసైగల ఆట' అన్నాడో కవి.

అది అక్షరసత్యం. ఆంధ్రప్రదేశ్ దాటి ఎక్కడికెళ్ళినా తెలుగు చెల్లదు. ఇంగ్లీష్ రాకుంటే ఏ భావాన్నీ పంచుకోలేం, ఏ పనీ జరగదు. మూగవాళ్ళలా కాలం వెళ్ళదీయాల్సొస్తుంది.

*



ఆరోగ్యం

ఆలోచించగలిగితే...

వేదగిరి రాంబాబు

"ఇంతకు ముందు నాకు ఒక్కడే కొడుకు. ఇప్పుడు ఆరుగురు...." తల్లి కన్నీటిలో ఓ తళుక్కు. ఆమె... యాక్సిడెంట్లో మరణించిన తన కుమారుడి అవయవాల్ని దానం చేసిన ఓ తల్లి. ఇతరుల బాధను గుర్తించడమే కాక తన వంతు సహకారాన్ని అందించాలనుకునే ఆ హృదయం ఎంత గొప్పది !

"బాబూ... నేనెవ్వరికీ ఏ దానమూ చేసి ఎరుగను. ఇవాళ ఈ దానం చేసే అవకాశం కలిగింది...." భర్త మరణానంతరం అతని అవయవాలను దానం చేయడానికి పూనుకుంటున్న భార్య మాటలివి. ఆమె ఆంతరంగిక సౌందర్యం ఎంత ఉన్నతమైనదో కదా...

ఇలాంటి వాళ్లు ఉండబట్టే కొంత మందైనా మృత్యు ముఖం నుంచి బయట పడగలుగుతున్నారు.

ఇంత వరకు ఎన్నో యదార్థగాథలద్వారా మరెన్నో విషయాలు తెలుసుకున్నాం. మనకి తెలీని విషయాలు మరెన్నో ఉన్నాయి. అలాగే అవయవదానం కోసం ఎదురు చూపులు చూస్తున్నవాళ్లెందరో.... వాళ్ల బాధలలోనే వాళ్లు మనకి ఎన్నో విషయాలు చేప్పడం లేదూ?

"కెడావర్ ఆరాన్ డొనేషన్స్ పెరిగితే బతికున్న వాళ్ల నుంచి అవయవభాగాల దానం కోసం ఎదురు చూడనక్కర్లేదు. అందుకే కెడావర్ దానాలను ప్రోత్సాహించాలి. అవయవాలు తీసిన తరువాత వాటిని వెంటనే అవసరమైన వాళ్లకు మార్పిడి చేయాలి. ఆలస్యమైన కొద్దీ ఆ అవయవాలు అవతలి వాళ్లకు సరైన సహకారాన్ని అందించలేవు" అంటున్నారు గ్లోబల్ హాస్పిటల్స్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా॥ కె.వి. సుబ్బారావు.



"ఇప్పుడిప్పుడే అవయవదానం చేయవచ్చని ప్రజలకు తెలుస్తోంది. ఎలా, ఎప్పుడు అవయవాలు దానం చేయాలన్న వివరాలు వాళ్లకు తెలియాలి. బ్రెయిన్‌డెత్ చెందిన వారి అవయవాలు మాత్రమే దానం చేయాలి. అటువంటి వారి అవయవాలనే డాక్టర్లు తీసుకోవాలి. అదీ బంధువుల ఇష్టం మేరకే! ఎలాగూ అతను లేక ఆమె చనిపోతున్నారు కాబట్టి వెంటిలెటర్స్ మీద ఉంచి, అవతల మార్పిడి కోసం వెయిట్ చేస్తున్న వ్యక్తినీ సిద్ధం చేసి అవయవాలు తీసుకుంటారు. 'మా అవయవాలు తీసుకోండి' అని బతికున్న వారు చెప్పినా డాక్టర్లు తీసుకోరు. బ్రెయిన్ డెత్ జరిగితేనే తీసుకుంటారు. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు కాబట్టి బతికున్నప్పుడు మనం మన అంగీకారాన్ని రాతపూర్వకంగా తెలపడం, మన వాళ్లకు చెప్పడం ముందు చూపుతో చేసేపని. "దానం కాబట్టి ఆర్థికపరమైన లావాదేవీ ఇక్కడ ఉండవు. కేవలం మానవతా ధోరణితో చేసే పనే ఇది"అంటున్నారు హార్ట్‌ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా॥ ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే.

స్టేట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యాక్టివిటీ రిజిస్ట్రి అంటే స్టార్... మన దేశంలో ఎవరికీ ఎటువంటి కష్టమూ, నష్టమూ కలుగకుండా ఎంత ఎక్కువ అవయవదానం వల్ల లబ్దిపొందగలరో ఆలోచించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య కార్యదర్శికి ఈ వైట్ పేపరును సమర్పించారు. ప్రభుత్వం స్పందించి రంగంలోకి దిగితే ఎంతో మందికి మేలు కలుగుతుంది. "అవయవదానం గురించి అవగాహన కలిగించడంతో పాటు లభించిన అవయవాలను అవసరమైన వాళ్లకు అందించడం అవసరం కదా! అందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఓ రిజిస్ట్రరు అవసరం" అంటున్నారు డా॥ పుప్పాలపద్మ.

"విదేశాలలోని నైపుణ్యానికి ఏ మాత్రమూ తీసి పోకుండా మన దగ్గర హాస్పిటల్స్ అభివృద్ధి చెందాయి. విదేశాలలో అపారమైన అనుభవం, పేరు సంపాదించు కున్న వైద్యులు మన దేశానికి రావడానికీ, సేవలందించడానికీ సిద్ధంగా ఉన్నారు. ఇతర దేశాల ప్రముఖ వైద్యులూ ఈ ఆసుపత్రులకు వచ్చి తమ సేవల్ని అందిస్తున్నారు. ప్రజలలో ఈ అవయవమార్పిడి మీద ఇంకా అవగాహన పెంపొందించాలి. అందుకు మనమందరం కృషి చేయాలంటున్నారు" హైదరాబాద్ గ్లోబల్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ కె. రవీంద్రనాథ్.

"ఈ అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు ఇతర దేశాలకన్నా ఎంతో తక్కువ ఖర్చుతో చేస్తున్నారు. అందుకని ఎన్నో దేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చి మరీ అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు చేయించు కుంటున్నారు. మెడికల్ టూరిజమ్ మన దగ్గర పెరుగుతోంది. అవయవదాన అవగాహన పెరగాల్సి ఉంది...." అంటున్నారు వైస్ ప్రెసిడెంట్ డి.ఆ ర్ పట్నాయక్.

అవయవదానం మార్పిడి గురించి ఇప్పటివరకూ చాలా విశేషాలు తెలుసుకున్నాం. ఈ శీర్షికలో మీరు అవయవదానం గురించి ఆలోచించగలిగితే చాలు.

※

కథ

రుక్మిణి

కానిస్టేబుల్ కనకయ్య అద్దంముందు నిలబడి ముస్తాబవుతున్నాడు. ఓసారి ముసిముసిగా నవ్వుకున్నాడు. బుర్రమీసాలను దువ్వెనతో ఓసారి దువ్వుకున్నాడు. మొహం, బుగ్గలు బూరెల్లా వుబ్బి తళతళ మెరుస్తున్నాయి. తాను అందగాడే. కానీ తలమీద ముందుభాగంలో బొచ్చు వూడిపోయి మైదానప్రాంతం ఏర్పడింది. దాన్ని టోపీతో కవర్ చేసుకోవచ్చు. ఫర్వాలేదు. కానీ నడుంమీది భాగంతోనే వచ్చింది చిక్కంతా. పనసపండులా... పెద్ద గుమ్మడికాయలా... తొమ్మిదినెలల గర్భిణీస్త్రీ పొట్టలా ఈ ఉదరం ముందుకు చొచ్చుకురావడం కాస్తంత వికారంగా అనిపించింది. దాన్ని బెల్టుతో ఎంత కవర్ చేసినా...ప్చ్... లాభంలేదు. దాన్ని తగ్గించుకునే మార్గం ఏంటబ్బా...?

కనకయ్య తీవ్రంగా ఆలోచిస్తూ బనీను బలవంతంగా ఒంటిమీదికి ఎక్కించుకున్నాడు. కనకయ్యకు తన డిపార్టుమెంటులో ఓ ప్రత్యేక స్థానముంది. మంచి బలశాలి, కండలుతిరిగిన శరీరం, తూకంవేస్తే వందకిలోలపైనే ఉంటాడు. డ్యూటీలో చాలా నిక్కచ్చిగా ఉంటాడని పేరు. కానీ కనకయ్యదంతా చీకటి బెదిరింపుల వ్యవ్వారం. మామూళ్లు దండుకోవడంలో డాక్టరేటు కూడా చేశాడు. మంచి ఇల్లు కట్టుకున్నాడు. పిల్లాజెల్లా లేరు. నగరంలో బినామీ పేర్లతో రెండు ఫ్లాట్లున్నాయి. ఇద్దరాడవాళ్ళతో సంబంధాలు. బ్యాంకులో మాత్రం భార్యామణి పేరుమీద అకౌంటుంది. సర్వీసింకా పదేళ్లుంది. ఈ పదేళ్లూ దడదడలాడించి బడాబడాగా సంపాదించాలి.

కనకయ్య ముసిముసిగా నవ్వుకున్నాడు.

"ఏంటో అద్దం ముందు ముసిముసి నవ్వులు..." భార్య సీతారత్నం వంటింట్లో నుండి కాఫీకప్పుతో వచ్చి అడిగింది.

"ఏంటేంటి? ఈ పొట్ట తగ్గేమార్గం ఏంటబ్బా అని ఆలోచిస్తున్నా... చూడ్డానికి నాకే వికారంగా ఉంది" అన్నాడు.

''రోజూ రోడ్డుమీద ఒక మైలు ఉరకండి. ఎప్పుడూ బండిమీద ఊరేగితే వుబ్బి ఊబకాయం రాక మరేమవుతుంది" రత్నం ఎత్తిపొడుపుగా అన్లేదు. చాలా నిజాయితీగానే అంది. అయినా కనకయ్య మిటమిటలాడాడు.

"నీ బోడి సలహాలు ఎవరికీ అక్కరలేదు. ఏంటీ... కాఫీనా అవసరంలేదు" అని బీరువాలోంచి మందుసీసా తీసి, రెండు పెగ్గులు పీకాడు. రత్నానికి ఒళ్లు మండిపోయింది.

"అరే... ఎప్పుడు బడితే అప్పుడు, యాడబడితే ఆడ తాగడం... పిచ్చపిచ్చగా తింటే పొట్ట పెరగదా?! అయినా పొద్దున్నే తాగకపోతే కొంపమునుగుతుందా?" అని గొణిగింది. కనకయ్య యమా గుర్రుగా చూశాడు.

"నీ గంగాళం నోరు మూస్తావా? ఇవాళ చాలా పనుంది" అని అతికష్టంమీద యూనిఫాం ఎక్కించుకుని బెల్టు బిగదీసుకునేసరికి తలప్రాణం తోకకొచ్చింది. దీని దుంపతెగా... పొట్ట... పొట్ట... పిర్రలు... పిర్రలు..." రత్నం కసిగా మనసులోనే గొణుక్కుంది.

కనకయ్య లాఠీ అందుకుని బయటికొచ్చి బండెక్కాడు. దారిలో మొన్న బ్రోతల్‌కేసులో ఇరికించేస్తానని బెదిరిస్తే వాడు వెయ్యి రూపాయలిస్తానన్నాడు. వాణ్ణి పట్టుకుని వసూలు చేయాలి.

బండి రయ్‌మని సాగి లాడ్జిముందాగింది.

"ఏరా నిన్న ఇస్తానన్న పైసలేవీ?! ఏం తమాషాగా ఉందా... రాస్కెల్?" అంటూ నాలుగైదు అసభ్యకరమైన తిట్లు వదిలేసరికి వాడు బెదిరిపోయాడు. ఓ దండం పారేసి సాయంత్రానికల్లా రెడీ చేస్తానని సవినయంగా విన్నవించుకున్నాడు. కనకయ్యకి ఒళ్లు మండిపోయింది. "ఛ... లం..కొడుకు... ఉదయమే పెద్ద సెటప్పుకు ఇస్తానని రాత్రి వాగ్దానం చేశాను. ఇప్పుడు ఒట్టి చేతులతో వెళితే అది వూరుకోదు. పెద్ద రబస. ఈ ముండాకొడుకు వాయిదాలు పెడుతున్నాడు. మనసులోనే తిట్టుకుంటూ స్టేషన్‌కి వెళ్ళాడు.

కనకయ్య మనసునిండా కసి... కసి... ఈ కసి తగ్గేదెలా? చూద్దాం. మరో దొంగసారాకేసు దొరకబుచ్చుకుంటే అవే రాల్తాయి. అందాక సినిమాహాలు, రైల్వేస్టేషన్ దగ్గర మాటేయాలి. రైల్లో వచ్చే



సారా కేన్లను దొరకబుచ్చుకుంటేసరి... అంతే... అంతే...!

స్టేషనంతా హడావుడిగా ఉంది. ఆరోజు కాలేజీ పిల్లగాండ్లేదో ధర్నా వెలగబెడుతున్నారు. అక్కడ అందరితోబాటు తనకూ బందోబస్తు డ్యూటీ... కనకయ్య నీరుగారిపోయాడు. అయినా కసి... కసి...

❊ ❊ ❊

అబ్బో కాలేజీ అమ్మాయిలూ, అబ్బాయిలూ జెండాలు పుచ్చుకుని గేటు ముందు బైఠాయించారు. అవునూ అసలు వీళ్లకు పనేం లేదా? బుద్ధిగా చదువుకోకుండా ఈ ధర్నాలు, రాస్తారోకోలు...నాన్సెన్స్.

"పెంచిన ఫీజులు తగ్గించాలి. ఇంజనీరింగ్ ఫీజులు వెంటనే తగ్గించాలి" అంటూ పిల్లలు కేకలు పెడుతున్నారు.

"ఎందుకు తగ్గించాలి. డబ్బు కట్టగలిగినోడే చదువుకోవాలి. కాకపోతే ఏ బర్రెలో మేపుకోవాలి" బర్రెలనే ఆలోచన రావడంతో కనకయ్యకు పొదుచుకొచ్చిన తన పొట్ట గుర్తుకొచ్చింది. అచ్చం అది గేదె కడుపులానే ఉంది. ఛ... ఛ...తాను ఈ ఏరియా కింగ్. తనకు ఎవడూ లెక్క లేదు. ఎవణ్ణీ లెక్కచేయడు. క్రూరంగా ఓసారి బుర్ర మీసాలు దువ్వుకుని పొజిషన్‌లో నిలబడ్డాడు. అరె... పోరగాళ్ళు తోసుకుని ముందుకు వస్తున్నారేం. వీళ్ల దెబ్బకి కనకయ్య కడుపులోని మద్యం ఉరకలెయ్యసాగింది. వెయ్యి... వెయ్యి... అంటూ కడుపులో ఏదో గెలుకుతోంది. కసి... కసి... అరె... ఎంత ఆపినా ఆగకుండా ముందుకు చొచ్చుకొస్తున్నాడు. మరీ ఆ పొట్టి టీషర్టువాడు విపరీతంగా రెచ్చిపోతున్నాడు. గొంతు చించుకుని కేకలు పెడుతున్నాడు. ఎగిరెగిరి పడుతున్నాడు.

అపుడు మొదలైంది అసలు పర్వం. పోరగాండ్ల చేతిలో, ఆడపిల్లల చేతిలో అట్టముక్కలు, బేనర్లే ఉన్నాయి. వీళ్ల పనిపట్టాలి. ఒక్కసారి వెనకనుండి 'ఛార్జ్' అన్నమాట వినిపించింది. ఎలుకలను వేటాడే వీర మూర్జాలాల్లా ఒక్కసారి పోలీసులు విరుచుకుపడ్డారు. "బాదు... బాదు... తన్ను... కొట్టు... కొట్టు... ఆడా, మగా అని చూడకు. జాలీ... కరుణా... అవసరం లేదు. లాఠీలకు పనిచెప్పండి. బూట్లతో కుమ్మండి. తలా, వీపూ, కాళ్లూ అని చూడకండి బాదండి...!

పొలోమని పోలీసులు మీదపడేసరికి పోరగాండ్లు పరుగు లంఘించుకున్నారు. కాళ్లు విరుగుతున్నాయ్. తలలు పగులుతున్నాయ్. ఒకడి నడుం విరిగింది. ఆడపిల్లల చున్నీలు చిరిగిపోతున్నాయ్. 'అయితే ఎవడికి లెక్క?! తరమండి... తరమండి... శత్రుమూకల్లా చీల్చి చెండాడండి. ఉరుకుతున్నా వదలకండి'

కనకయ్య కసితో చాలామందిని బాదాడు. అదుగో ఆ టీషర్టు పోరడు. వాణ్ణి ఒక్క కుమ్ముకుమ్మాడు. వాడు బొక్కబోర్లా పడ్డాడు. "బాదు... బాదు..." కనకయ్య కసితీరా లాఠీతో వాడి వీపు పగలదీశాడు. వాడు ఏడుస్తున్నాడు. రక్తం కారుతోంది. తనకేం లెక్క. బాదడమే తన పని. హూ.. బొర్ర.. ఆయాసమొస్తోంది. ఇక బాదే ఓపిక లేదు. మరి తన కసి

తీరలేదుగదా... కాండ్రించి వాడిమీద ఉమ్మాడు. హమ్మయ్య కసి కాస్త చల్లబడింది. పోరగాండ్లు పరార్... పరార్...!

❊ ❊ ❊

కనకయ్య ఇంటికి తిరిగొచ్చేటప్పుడు వెయ్యికోసం మళ్లీ లాడ్జి దగ్గరకు పోయాడు. అక్కడో పెద్ద గుంపు టి.వి. ముందు గుమికూడి ఉన్నారు. టి.వి.లో అంతకుముందు జరిగిన భీభత్సకాండ ప్రసారమవుతోంది. కొంతమంది జనం కనకయ్యను చూడగానే పులిని చూసిన మేక పిల్లల్లా బెదురుతూ పక్కకు జరిగారు. లాడ్జివాడు వెయ్యితీసి చేతిలో పెట్టి దండం కూడా పెట్టాడు. కనకయ్య ఛాతీ పొంగితే బాగానే ఉండును. కానీ పొట్ట పొంగింది. బెల్టు ఫట... ఫట... లాడింది. అది కాస్తా వూడి, ప్యాంటు జారిపోతుందేమోనని రొమ్ము మాత్రం విరుచుకుంటూ పెద్దసెటప్ వున్న ఇంటికి పోయాడు. ఆ మహాలక్ష్మి దూరంనుండే చూసి దఢాల్న తలుపేసుకుంది. కనకయ్యకర్థం కాక వెనక్కి తిరిగి తన ఇంటికి చేరుకున్నాడు. రత్నం కనకయ్యను చీదరంగా చూసింది.

"అన్నం పెట్టవే" పగిలిపోతున్న బెల్టును సరిచేసుకుంటూ అన్నాడు.

"పెట్టుకో..." అని రత్నం అరిచినంత పనిచేసి రుసరుసా ఇంటివెనక్కి వెళ్లిపోయింది. కనకయ్యకేం అర్థంకాక మంచంమీద కూలబడ్డాడు. మనసెంతో చికాగ్గాఉంది. ఇంతకుముందే కాలేజీ పోరగాండ్లను వీరతరుముడు తరిమిన కీచకుడిలాంటి తనపై ఇంత నిర్లక్ష్యమా? పళ్లు ఫట... ఫట... కొరుకుతున్నాడు.

"మనిషికి కాస్తంత మంచీచెడూ విచక్షణాజ్ఞానం వుండాలి. తోటి మనిషి... హవ్వ... పసిపోరగాండ్లను చావబాది వుమ్మేస్తావా? ఏం పుట్టుక నీది? రత్నం దండకానికి తగులుకుంది. కనకయ్య లేచి రత్నం జుట్టు పట్టుకున్నాడు. పిడిగుద్దులు గుద్దే సమయానికి ఇంటిముందు జీపు ఒకటి వచ్చి ఆగింది. దాన్లోంచి సి.ఐ., మరో ఇద్దరు ఎస్సైలు దిగారు.

"కనకయ్యా... డిపార్టుమెంటు పరువు తీస్తావా? దేశం మొత్తం అసహ్యించుకునేలా చేస్తివి. యూ ఆర్ సస్పెండెడ్... విప్పు యూనిఫాం విప్పు అంటూ సి.ఐ. గద్దించాడు. బలవంతంగా కనకయ్య యూనిఫాం, టోపీ వగైరా స్వాధీనం చేసుకుని జీపెక్కి వెళ్లిపోయారు. లుంగీ చుట్టుకుని కనకయ్య వెర్రిచూపులు చూస్తున్నాడు.

లాభంలేదు. ఈ రత్నం నవ్వు భరించలేను. ముందు దాన్ని కొట్టాలి. ఇంట్లో అయిపోయింది. లుంగీతోనే బజార్లో పడ్డాడు. బజార్లో కాన్వెంటు పిల్లలు గుంపులుగా పోతున్నారు. వారు కనకయ్యను గుర్తుపట్టారు. కొట్టండ్రా అంటూ పిల్లలందరూ కేకపెట్టారు. రాళ్లందుకుని కొట్టడం మొదలెట్టారు. కనకయ్య బొర్రకూ, పిర్రలకూ తగులుతున్నాయి. కనకయ్య పరుగు లంఘించుకున్నాడు. పరుగో పరుగు. లుంగీ ఎప్పుడూడిపోయిందో కూడా తెలీదుమరి!

❊



మనమూ-మన నమ్మకాలు

వానరాకడ

పులి కల్యాణి

ఋతుపవనాలు రాష్ట్రంలోకి అనుకున్న సమయంలో రాకపోవడంతో వానలు కురవవన్నది సాధారణమైన విషయం. గత రెండు సంవత్సరాలు సకాలంలో కురవడంవల్లనే అనుకున్న దానికన్నా ఎక్కువ వర్షపాతం నమోదై మన జలాశయాలు నీళ్లతో నిండిపోయాయి. కొన్నిచోట్ల ఎక్కువై గేట్లు తెరిచారు కూడా!

కానీ ఈసారి ఏ కారణాలవల్లనో వర్షాలు ఒకసారి మురిపించి మొహం చాటేశాయి. సాంకేతిక, భౌగోళిక కారణాలు చాలా ఉండొచ్చు. మరీముఖ్యంగా పల్లెటూర్లలో మొదట కురిసిన వానలకు విత్తనాలు చల్లినవారు, నేలలు బీటలువారిపోవడంతో... గుండెలు బరువెక్కి నెర్రెలు బారిన భూములవంక దిగులుగా గుడ్లప్పగించి చూస్తున్నారు.

ఆరోజు ఉదయం మార్కెట్టుకు బయలుదేరాను. అంతా చాలా హడావుడిగా ఉంది. చికెన్‌షాపుల దగ్గర విపరీతమైన రద్దీ. ప్రతివాడూ ఒకటో, రెండో కోళ్ళను ఖరీదుచేసి వుల్లాసంగా ఇళ్లకు బయలుదేరుతున్నారు. కారణం అర్థం కాలేదు. ఇంటికి వచ్చాను. మా ఇంటి ముందునుండి పాతికదాకా కుటుంబాలవాళ్లు నెత్తిన వంట సామాగ్రి గంపలు, చేతుల్లో కోళ్లు పుచ్చుకుని కేరింతలుకొడుతూ బయలుదేరుతున్నారు. ఒకర్ని ఆపి "ఏంటయ్యా... ఈ సంబరం. ఏదైనా పండగా...?" అనడిగాను..

అతడు బోసినవ్వు నవ్వి... "వనభోజనాలు సార్" అని ఈలకూడా వేశాడు. ఇంతమంది కూడగట్టుకుని వనభోజనాలంటే ఏదో బలమైన కారణమే ఉంటుంది. అదే విషయం అడిగాను. అతను భార్యాపిల్లలను నడుస్తుండమని చెప్పి నాకు వివరణ ఇచ్చేందుకు తగులుకున్నాడు. "గీ ఏడు గిప్పటిదాకా వానలు పడలేదాయె. పంటలు ఎండిపోతన్నయి. గిట్ల అందరం వనభోజనాలకు పోతె గ్యారంటీగా వానలు కురుస్తయి... సూడుండ్రి" అని ఎగురుకుంటూ పోయాడు.

మర్నాడు గొల్లవాడలోని జనం... తర్వాత కాపువాడ జనం... అట్లా వంతులవారీగా వనభోజనాలకు బయలుదేరారు. అన్నీ సమకూరి ఆనందంగా ఉన్నప్పుడు వనభోజనాలకు(పిక్నిక్) పోవడం ఆనందమే! కానీ ఈ వానలు కురవడానికీ, వనభోజనాలకీ సంబంధం ఏంటో అర్థం కాలేదు. వనభోజనానికి పోయివచ్చిన ఒక కుటుంబాన్ని ఇదే విషయం కదిపాను. "అబ్బో... ఇది ఈనాటి ఆచారం కాదు. ద్వాపరయుగంలో ఇట్లాగే వానలు రాకపోతే ఆ కృష్ణపరమాత్ముడే అందర్నీ సముద్రం ఒడ్డుకు వనభోజనాలకు తీసుకుపోతే... ఇగ సూడుండ్రి... వానంటే వాన అంటూ తన పురాణవిజ్ఞానాన్ని(?) నా మెదడులోకి దూర్చడానికి ప్రయత్నించాడు. నాకు కొన్ని ధర్మసందేహాలు కలిగాయి. "అదిసరె, సారూ... సముద్రం ఒడ్డునే సాంబడు అనేవాడికి ఆడవేషమేసి... గర్భిణిలా చేస్తే వాడికి ముసలం(రోకలిబండ) పుట్టింది గదా! దాంతోనే వాళ్లు కొట్టుకుచచ్చారు గదా..." అని కాస్త నా పాండిత్యాన్ని కూడా అందించాను. అతడిముఖంలో రంగులు మారాయి. వెంటనే నేనందుకుని "మరి గతరెండు సంవత్సరాలు ఈ తంతు ఏమీ లేకుండానే కుండపోతగా వర్షాలు కురిశాయి కదా. కొత్త ప్రభుత్వానికి అవి ఆహ్వానం పలికాయా? పాత ప్రభుత్వాన్ని నిరసించాయా?" అతను సమాధానం చెప్పకుండా మొహం ధుమధుమలాడించుకుంటూ పోయాడు.

ఆవారంలోనే ఇంకా చాలా గమ్మత్తులు జరిగాయి. రైతులు, గ్రామస్తులు ఊరిచివర్లో ఆంజనేయస్వామి గుడిని మొత్తం సీలుచేసిపారేసి దాన్ని మొత్తం నీళ్లతో నింపేశారు. వాన సంగతేమోగానీ ఇటుకపెచ్చులూడి నీరంతా పక్కవీధిని, రోడ్లను బురదమయం చేసిపారేసింది. తర్కానికి అందని విశ్వాసాలు.

ఇంకా చిత్రమేమిటంటే ఆ ఊర్లో కాస్తంత సంపన్నుడైన వ్యాపారి ఓ శుభదినాన అందరికీ మేళతాళాలతో శుభలేఖలు పంచాడు. అతనికి వివాహం కావాల్సిన పిల్లలెవరూ లేరు. శుభలేఖలో ఏముందబ్బా అనిచూస్తే తాటితోపులో రావిచెట్టు, వేపచెట్టు పెనవేసుకుని పెరుగుతున్నాయట. పాపం వాటి ఆలనాపాలనా చూసేవారెవరూ లేకపోయేసరికి అవికాస్తా అలిగి కూర్చున్నాయి. అందులోనూ అవి భార్యాభర్తలట. మరి వేపచెట్టు, రావిచెట్టుల్లో ఏది భర్తో...? దేనికెవరు భార్యో అర్థం కాలేదు.

ఇంకేం.. మేళతాళాలు, బ్రాహ్మణులు, మంగళసూత్రాలు. ఊరందరికీ అక్కడే భోజనాలు, చదివింపులు. ఇక దాంతో మా ఊర్లో ఖచ్చితంగా వానలు కురుస్తాయన్న నమ్మకం ఏర్పడింది.

మరేమైంది? ఇంతవరకు ఒక్క జల్లూ పడలేదు. ఏంచేస్తాం, ఎవరి వెర్రి వాళ్లకానందం!

*

సమీక్షణం

నాటకాలు డైలాగుల సంతలు కారాదు

జ్వాలాముఖి

ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, "రసరంజని" సంయుక్త ఆధ్వర్యంలో కిందటితరం ఆరునాటకాలను "రవీంద్రభారతి"లో ఈతరం ప్రేక్షకులకు చూపారు. 1944-64 మధ్య వచ్చిన నాటకాలను 2005లో చూపగా, 1958-72 వరకు వచ్చిన నాటకాలను 2006లో (మూడు జులైనుంచి ఎనిమిది జులై వరకు) చూపారు. ప్రతి ప్రదర్శనకూ ముందు ఒక సభ నిర్వహించారు. అందులో ఇద్దరు నాటక దర్శకులకు లేక కళాకారులకు సన్మానం చేశారు. ప్రముఖులు లాంఛన ప్రసంగాలు చేశారు. ఒక ప్రముఖునితో నాటక పరిచయాన్ని చేయించారు. అధిక ప్రసంగాలకిచ్చిన అవకాశం నాటక పరిచయకర్తకీయలేదు. ఈ నాటక పరిచయ కర్తలు చాలా ఆనాదృతంగానూ, అసౌకర్యంగానూ, ఆదరాబాదరాగానూ నాటకం వేసే లోగా మాట్లాడాల్సిరావడం బాధాకరం.

జులై మూడు నాటి సాయంత్రం ప్రదర్శించిన నాటకం రావిశాస్త్రి రచించిన 'నిజం'(1962). ఈ నాటకంలో ఇది వరకు స్వయానా రావిశాస్త్రి లాయరు పాత్ర వేశాడు. ఈ నాటకం మధ్యలో రావిశాస్త్రి పాత్రను కల్పించి ఆయా సందర్భాల వ్యాఖ్యాతగా ప్రవేశపెట్టారు. పెద్ద ఫలితం కనిపించనేలేదు. అందరూ మామూలు నాటకాల ధోరణిలో నటించారు.

ఒక పార్లమెంటు సభ్యుడు సార్వభౌమారావు. అతడి సుపుత్రుడు తాగుడు పార్టీలో ఉద్రేకాలు పెరిగి తన తండ్రిని దూషించినందుకు తట్టుకోలేక ఆ మిత్రుని తలవగుల గొట్టి చంపేస్తాడు. మిగతా మిత్రులు ఎంపీని ఆశ్రయిస్తారు. అప్పటికే ఆ ఇంట్లో పనిమనిషి, వంటమనిషి చివరికి ఇంటిమనిషిగా ఉంటున్న ఉంపుడుగత్తె కొండమ్మ, సుశీలగా మారి "ఎంపీ" పంచప్రాణమౌతుంది. ఆమె అంటే ఇష్టపడి, అలవాటు పడిన మరో మామూలు దోషి ఆ ఇంట్లోకి రావడం, అప్పుడే ఎంపీ ఇంటికి రావడం, ఆ దోషిని ఆమె దాచేయడం, ఎంపీ వాడిని పసిగట్టి ఒక గదిలోకి నెట్టి, తలుపేసేయడం చాలా సహజంగా సంభవిస్తాయి. ఇంతలో కొడుకు అఘాయిత్యం తెలుస్తుంది. ఆ హత్యానేరాన్ని కొడుకు మీదినుంచి తప్పించి, దొరికిన దొంగమీదికి నెట్టేస్తాడు. ఆ మేరకు తన ఇష్ట సఖిచేత, అబ్బాయి స్నేహితుల చేత "కాగితాలు" రాయిస్తాడు. వాటిని ఫిర్యాదులుగా ఇంటి ఎదుటే ఉండే పోలీసు స్టేషను అధికారికి అందజేస్తాడు. సుశీల ప్రేమికుణ్నే హంతకునిగా ఖాయంచేసి కేసుపెట్టేస్తారు. అందుకు అనుకూలంగా ఎంపీ, అబ్బాయి (నాటిపార్టీ) స్నేహితులు కోర్టులో ఎంపీ హామీ మేరకు సాక్ష్యాలు చెబుతారు. ఇంట్లోకి దూరిన మామూలు దొంగ మీదికి నేరం నెట్టేట్లు అన్ని వ్యూహాలూ ఎంపీ పన్నుతాడు. కోర్టులో సాక్ష్యాలు, వాదాలు సాగుతాయి. సుశీల తన పతిత జీవితం గురించి చెప్పి వాపోతుంది. తన పరిచయాలను అంగీకరిస్తుంది. చివరికి నిరపరాధి అయిన ఆ దొంగకు 'ఉరిశిక్ష' పడుతుంది. సుశీల ఇంటికొచ్చి పశ్చాత్తాపపడుతుంది. దు:ఖిస్తుంది. తన పతనానికీ, ప్రేమ విచ్ఛిన్నానికీ కారణమైన ఎంపీని నేరస్తుడి(నిజం)గా చెప్పదు. వేదాంతం మాట్లాడుతుంది. వెళ్లిపోతానంటుంది. ఎంపీ బతిమిలాడతాడు. నిరపరాధి అయిన దొంగప్రియుని కాపాడదు సుశీల.

హంతకుడిగా రుజువైన అమాయకుణ్ని రక్షించడానికి అబ్బాయి స్నేహితుడొకడు సాహసించబోగా అతని తండ్రి దీనావస్థను చూపి వాడి నోరు మూస్తాడు ఎంపీ. తన పతనానికి అన్ని విధాలా కారణమైన "ఎంపీ"ని నేరస్థుడిగా చూపడానికి, నిరపరాధి అయిన తన ప్రేమికుణ్ని రక్షించడానికి సాహసించదు. కథ అర్ధాంతరంగా ముగిసినట్లనిపిస్తుంది. నిరపరాధి ఉరిశిక్షకు బలవుతుంటే ఏ పాత్రా తన పరిధి దాటి బయటికి రాదు. 1960వ దశకంలో యువతరం (విశాఖ, ఉక్కు) ఉద్యమాలు రగిలిస్తున్న కాలంలో రావిశాస్త్రి ఒక స్త్రీ, పతిత ఎలా అయిందో చెప్పడానికే ఆసక్తి చూపుతాడు కాని చైతన్యం పేరుకుంటున్న కాలంలో ప్రజల ప్రమేయాన్ని పట్టించుకోడు. స్త్రీ, పతిత ఎంత సహజంగా ఆ పరాధీనతలో అయిందో అంతే సహజంగా జీవిత గుణపాఠంలో ఎదురుతిరిగి పార్లమెంటు మెంబరును, అతని సుపుత్రుణ్ని (నిజమైన హంతకుణ్ని) నిజం చెప్పడానికి సాహసిస్తున్న మరోనేస్తగాడిని, అభివృద్ధి చెందే చైతన్యాన్ని ఉనికిలోకి రాకుండా చేయడం రావిశాస్త్రి అపజయం. ఈ నాటకానికి జీవిత యదార్థంలో, సమాజిక చైతన్య వికాసంలో, అరవయ్యవ దశకంలో కానీ ఈనాడు కానీ ప్రాసంగికత లేదని తేలుతుంది. "డైలాగుల డ్రామాలు" ఒక వ్యసనంగా దాపురించాయి. తెలుగు నాటకరంగానికి పాత్రలు జీవితాలు, ఇతివృత్తం వైరుధ్యాలు, సంఘర్షణలు దృశ్యయథార్థంగా ఎదగకుండా చేసింది అవగాహనలేనివి, అనిజాన్ని నిజం చేయడం విచారకరం.

✻



మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, ఫోన్ : 9849130141

హిప్నో కమలాకర్

నేను ఇంటర్ సెకండియర్ చదువుకుంటున్నాను. కానీ చదివింది చాలా తొందరగా మర్చిపోతున్నాను. అంతేకాక ఎవరైనా, ఏదైనా అంటే దానిని ఎక్కువ సీరియస్‌గా తీసుకొని మూడురోజుల వరకు భోం చేయను ఈ కారణం చేత నా ఫ్రెండ్స్ కూడా నాతో మాట్లాడటానికి భయపడ్తుంటారు. నేను కూడా నలుగురిలో తిరగలేను. నాకు తగిన సలహా ఇవ్వండి.

భాగ్యలక్ష్మి, అన్నదేవర పేట

నువ్వు ఇన్ఫీరియారిటీ, సోషల్ ఫోబియాలతో బాధపడుతున్నావు. నీ శక్తి సామర్థ్యం, విజ్ఞానం, నైపుణ్యాల పట్ల నీకు విశ్వాసం లేకపోవడం వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. నీ చుట్టూ ఉండే వారందరూ చేయగలుగుతున్న పని వారి తోటి మనిషిగా నువ్వెందుకు చేయలేకపోతున్నావని ఆలోచిస్తే నీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఇక నీ చదువు విషయానికి వస్తే, నువ్వు చదివే విధానంలో లోపం కారణంగానే చదివిన కొద్దిరోజులకే మర్చిపోవడం జరుగుతోంది. మెదడు ఒకే విషయాన్ని 45 నిమిషాలకు మించి ఏకధాటిగా గ్రహించలేదు. ఆ పరిధి దాటి నువ్వు చదివితే దానిలో నీకు మొదటిది, ఆఖరుది గుర్తుండి మధ్యలోది మర్చిపోతావు. కొద్దిరోజులు దాటిన తరువాత మిగిలిన దానిని కూడా మర్చిపోతావు. దీనిని నివారించాలంటే ఈ క్రింది విధంగా చెయ్. 45 నిమిషాలు చదివాక పుస్తకం మూసి 10నిమిషాలపాటు రిలాక్స్‌డ్‌గా ఉండి చదివిన విషయాన్ని నెమరువేసుకో. మళ్ళీ 45 నిమిషాలపాటు చదివి మళ్ళీ పుస్తకం మూసి 10 నిమిషాలు రిలాక్స్‌డ్‌గా ఉండి నెమరువేసుకో. ఇలా ఎంతసేపైనా, ఎన్ని గంటలైనా నీకు పాఠ్యాంశాలు కంఠస్థం వచ్చేదాకా చదువుకో. అనంతరం ఏడు రోజుల తరువాత మళ్ళీ రివిజన్ చేసుకో. 15 రోజుల తరువాత మళ్లీ రివిజన్ చేసుకో. 30 రోజుల తరువాత మళ్ళీ రివిజన్ చేసుకో. ఇలా చేస్తే నువ్వు చదివిన విషయాలు మెదడులో చాలా బలంగా రికార్డ్ అవుతాయి. నువ్వు పెద్దదానివై, ముసలిదానివై పోయినా గుర్తుంటాయి. ఈ విధంగా చదువుకోవడానికి అనుగుణంగా నీ ఎకడమిక్ ఇయర్‌ని ప్లాన్ చేసుకున్నట్లయితే ఇక కెరీర్ ట్రాక్, గోల్డెన్ ట్రాక్‌గా మారుతుంది. మీరు చదవడం ప్రారంభించిన దానికి, పరీక్షలకు నడుమ తక్కువ కాల వ్యవధి ఉన్నప్పుడు ఒక ప్రణాళిక తయారు చేసుకొని తప్పనిసరిగా మరి కొన్నిసార్లు రివిజన్ చేసుకునేలా ప్లాన్ చేసుకొని సిద్ధం కండి. అప్పుడు మరుపు అనే ప్రశ్నే మీ జీవితంలో తలెత్తదు.

నేను ప్రైవేట్ స్కూలో టీచర్‌గా పని చేస్తున్నాను. నేనిప్పుడు డిగ్రీ ఫైనలియర్‌లో మిగిలిన రెండు సబ్జెక్టులను పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. వాటిని ఎంత కష్టపడి చదివినా పాస్‌కావడం లేదు. మాది చాలా కష్టాల జీవితం నా చిన్నప్పుడే మా నాన్న మరణించాడు. మా అమ్మగారు నేను 10వ తరగతి చదువుకుంటుండగానే మరణించారు. కొద్దిరోజులు పని చేసుకుంటూ మరి కొద్ది రోజులు చదువుకుంటూ ఇలా డిగ్రీ వరకు వచ్చాను. ఇప్పుడు చదువుకుంటుంటే నా మైండ్ కంట్రోల్‌లో ఉండటం లేదు. పుస్తకం తెరిస్తే ఏవో పిచ్చి ఆలోచనలు వస్తున్నాయి. తగిన సలహా ఇవ్వండి.

వెంకటేశం, చుండూరు.

నీ వ్యక్తిగత నేపథ్యం రీత్యా ఇతరుల నుండి సానుభూతి పొందుతూ మానసికంగా ఉపశమనం పొందే లక్షణం నీలో ఉంటుంది. దానిలోనే ఆనందాన్ని పొందుతూ నీ సామర్థ్యాలను, విజ్ఞానాన్ని, నైపుణ్యాల్ని పెంపొందింప చేసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుంటావు. సానుభూతి అనేది భిక్షగాడికి వేసే బిక్షలాంటిది. అది గుర్తెరిగి వ్యవహరిస్తే నిన్ను నీవు తవ్వుకోవడం మొదలుపెడ్తావు. జీవించి ఉండటానికి, ఆహారపానీయాలు తీసుకోవడం, శ్వాసక్రియ ఎంత అవసరమో నీ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడానికి చదువు కూడా అంతే అవసరమని భావిస్తావు. నీ మేథస్సును వెలికితీస్తావు. ఈ ప్రపంచంలో నువ్వేం చేయాలన్నా, ఏం సాధించాలన్నా నీకునీవుగా మాత్రమే సాధించుకోవాలని గుర్తిస్తావు.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్ళకు మానసికమైన సమ్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ **శ్రీ హిప్నోకమలాకర్** తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

ఎలా మరిచిపోగలను...

సుబ్బులక్ష్మీ సుబ్బారావూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. పాతిక సంవత్సరాల వైవాహిక జీవితాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ శుభసందర్భాన్ని బ్రహ్మాండంగా సెలిబ్రేట్ చేసుకున్నారు. పార్టీ అనంతరం బంధుమిత్రులందరూ వెళ్లిపోయారు. "నువ్వు నన్ను పెళ్లి చేసుకుంటానని అడిగిన సందర్భం గుర్తుందా సుబ్బూ. ఆ ఆనందంలో నేను ఎంత మైమరిచి పోయానంటే గంటసేపు నానోట మాట కూడా పెగల్లేదు. అవునూ, నీకు ఆ రోజు గుర్తుందా?" అని ముద్దుముద్దుగా సుబ్బారావునడిగింది సుబ్బులక్ష్మి. అందుకా సుబ్బారావు "ఎలా మరిచిపోగలను సుబ్బులూ. ఆ గంటే కదా నా జీవితంలో మధురాతి మధురమైన మరిచిపోలేని సమయం" అన్నాడు.

టీ బ్రేక్

ఎం.వి.ఎస్.శర్మ

అన్ బ్రేకబుల్

శ్రీకాంత్ చురుకైన సేల్స్‌మెన్. కిందపడినా పగలని టీకప్పు గురించి ఒకచోట డిమాన్‌స్ట్రేషన్ ఇస్తున్నాడు. "ఇదిగో చూశారా, ఇది అన్ బ్రేకబుల్. మీ చేతిలోంచి పొరబాటున ఇలా జారిపడినా పగిలిపోదు. కావాలంటే చూడండి" అని కింద పడేశాడు. కప్పు పగిలిపోలేదు. "చూసేరా ఎత్తు నుంచి పడ్డా పగిలిపోదు" అని కాస్త ఎత్తునుంచి పడేశాడు. ఈసారీ పగల్లేదు. శ్రీకాంత్ రెచ్చిపోయి "ఇదిగో చూడండి" అని కప్పు బాగా పైకి ఎగరేశాడు. అది కిందపడి ముక్కలైంది. "చూశారా! అన్ బ్రేకబుల్ టీకప్పు లోపలిభాగం ఇలా ఉంటుందన్నమాట" అన్నాడు సమయ స్ఫూర్తి తో శ్రీకాంత్.

సమస్య

ఉద్యోగం కోసం రామారావు తెగ తిరుగుతున్నాడు. తొక్కని ఆఫీసు గుమ్మంలేదు. తిరగని ఊరులేదు. అదేవిటో పాపం ఉద్యోగం మాత్రం దొరికి చావడం లేదు. నోవేకెన్సీ బోర్డులను అదేపనిగా చూడడం అలవాటైపోయిన రామారావుకు ఓ రోజున సడెన్‌గా 'కావలెను' బోర్డు కనిపించింది. రామారావు ఆనందానికి పట్టపగ్గాల్లేవు. ఆ ఆఫీసులోకి వెంటనే దూరాడు. ప్యూన్ ఒకడు ఎదురొచ్చి సాదరంగా ఛైర్మన్ ఛాంబర్‌లోకి తీసుకెళ్లాడు. రామారావును చక్కగా, వివరంగా ఇంటర్వ్యూ చేశాడు ఛైర్మన్. "యు ఆర్ సెలక్టెడ్" అన్నాడు. "ఇంతకూ నా ఉద్యోగం ఏమిటి సార్?" అనడిగాడు రామారావు. "నా బిజినెస్‌లో రోజూ నాకెదురయే చిక్కులనెలా పరిష్కరించాలో ఆలోచించి, నాకు సలహాలివ్వాలి. ఇదేనీ జాబ్" అన్నాడు ఛైర్మన్. "ఇంతకీ నా జీతమెంత సార్?" అనడిగాడు రామారావు. "పదివేల రూపాయలు" అని ఛైర్మన్ చెప్పాడు. డ్యూటీలో ఎప్పుడు చేరాలి? అనడిగితే "వెంటనే చేరిపో" అన్నాడు ఛైర్మన్. "యస్ సార్"అని హుషారుగా అంటూ "సార్ మీకెదురైన చిక్కులేమిటో చెప్పండి" అనడిగాడు రామారావు. "నీకు పదివేలు ఎక్కడినుంచి తెచ్చివ్వాలా అన్నదే నన్ను వేధించే చిక్కు సమస్య. దాన్నెలా సాల్వ్ చేయ్యాలో ఆలోచించి ఫైల్ తయారు చెయ్" అన్నాడు ఛైర్మన్.

ఎందుకంటే...

వ్యవసాయంలో పిహెచ్‌డి చేస్తున్న మేధావి శోభనాద్రి ఫీల్డ్‌వర్క్ కోసం ఓ గ్రామానికి వెళ్లాడు. అక్కడ తోటపెంచుతున్న రైతు సత్తెన్నతో తోటలపెంపకం గురించి వివరాలు చాలా సేకరించాడు. సత్తెన్న ఏం జాగ్రత్తలు తీసుకుంటున్నాడో అడిగాడు. చివరికి పెదవివిరిచి "ఇలాగే నువ్వు గనక తోట పెంచితే, ఒక్కో చెట్టుకు ఇరవై బత్తాయి కాయలు కూడా దిగుబడి రాదు తెల్సా"అన్నాడు. "తెల్సండి, ఇరవై కాదు కదా ఒక్క బత్తాయి కూడా కాయదండి. ఎందుకంటే అది మామిడి చెట్టండి" అన్నాడు సత్తెన్న చేతులు కట్టుకుని.

నన్నాపకు

'ఏదైనా ముందు మనం ఆచరించాలి. ఆ తర్వాతే ఇతరులకు చెప్పాలి' అన్న సూక్తిని బాగా వంటపట్టించుకుంది ప్రియ. ప్రేమ విషయంలో స్నేహితులకు సలహా ఇచ్చేముందు తానే ప్రేమించాలని నిర్ణయించింది. నిర్ణయించగానే రాజాను ప్రేమించేసింది. రాజాకూడా రెడీ అన్నాడు. వారి ప్రేమ ఫలించిందన్న ఉత్సాహంతో ప్రేమ విషయంలో ఎడాపెడా సలహాలిచ్చి పారేస్తోంది ప్రియ. ఓ రోజామె స్నేహితురాలు "మాకు సలహాలిచ్చే ముందు నీ సంగతి చూసుకో. రాజా ఇంకో అమ్మాయితో తిరుగుతున్నాడు" అని బాంబు పేల్చింది. ప్రియ వెంటనే ఓ రివాల్వరు తీసుకుని రాజా రూముకు వెళ్లింది. అక్కడ రాజా ఇంకో అమ్మాయితో ప్రేమ నల్లాపాలు సాగిస్తుండేసరికి కోపం పట్టలేక రివాల్వర్ తీసి తన తలకు గురిపెట్టుకుంది. "అయ్యో చచ్చిపోతావు" అంటూ రాజా లేవబోతే ప్రియ అంది "నిన్ను కాల్చేముందు నన్ను నేను కాల్చుకోవాల్సిందే. నన్నాపకు"

కాలింగ్ బెల్లు

తమ కాలింగ్ బెల్లు చెడిపోయిందనీ, రిపేరు చెయ్యడానికి ఎలక్ట్రీషియన్‌ను పంపాలనీ రుక్మిణి షాప్‌కు ఫోన్ చేసింది. నాలుగు రోజులైనా ఎవరూ రాలేదు. రుక్మిణికి వళ్లు మండింది. మళ్లీ షాప్‌కు ఫోన్ చేసింది. "ఎలక్ట్రీషియన్‌కు ఫోన్ ఇవ్వండి" అని అంది. అతడు ఫోనందుకోగానే చెడామడా తిట్టేసింది. అప్పుడా ఎలక్ట్రీషియన్ "మేడమ్ నాల్రోజులుగా మీరిచ్చిన అడ్రెస్సుగల ఇంటికి వెళ్తూనే ఉన్నానండీ. ఎంతసేపు బెల్లు కొట్టినా ఎవరూ తలుపు తియ్యడం లేదు. నేనేం చెయ్యగలను చెప్పండి" అన్నాను వినయంగా.

కొత్త పుస్తకాలు

జీవిత విషాదకోణాలను ఆవిష్కరించిన కథావార్షిక 2005



ప్రముఖ సాహితీసంస్థ మధురాంతకం రాజారాం ట్రస్టు కథావార్షిక 2005 పేరుతో కథల సంపుటిని తీసుకువచ్చింది. 2005వ సంవత్సరంలో వివిధ చోట్ల అచ్చయిన మొత్తం కథలన్నింటిలో నుంచి 30 కథలను ఎన్నికచేసి అందులో 16 కథలతో ఈ పుస్తకాన్ని ప్రచురించారు. చదవదగిన కథలుగా 26 కథల పేర్లజాబితాను రచయితల, ప్రచురణ వివరాలను పుస్తకం చివర ఇచ్చారు. మార్కెట్ వ్యవస్థ నేపథ్యంగా అమలవుతున్న ప్రపంచీకరణ విధానాల ప్రభావం మానవ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వర్తమాన సమాజంలో రైతుల ఆత్మహత్యలనుండి కార్పోరేట్ కళాశాలలలోని విద్యార్థుల ఆత్మహత్యల వరకూ ఈ పరిస్థితిని మన కళ్ళముందుంచుతున్నాయి. ఈ సంపుటిలోని ప్రతి కథా ఒక నూతన కోణాన్ని ఆవిష్కరించింది.

కులం, మతం దగ్గర్నుంచి ప్రపంచీకరణ వరకూ భిన్న కోణాలలో ఈ సంపుటిలోని రచయితలు ఆవిష్కరించారు. 'బైపాస్ రైడర్స్' కథలో మతం మనుషుల మధ్య ఒక అనవసర విషయంగా ఎలా ఉందో రచయిత భాషా సమర్థవంతంగా చెప్పారు. పాఠకుడ్ని చాల వేగంగా తన కథలో లీనమయ్యేలా చేసి ఈ రచయిత ఒక గొప్ప మానవతా పూరిత కథను చెప్పగలిగాడు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత డిశెంబరు 6 సంఘటనకు ముందు గ్రామీణ ప్రాంతాలలో హిందూ ముస్లిం కుటుంబాల మధ్య నిష్కల్మశమైన సామరస్యం వెలసిల్లడం ఈ కథ మనకు గుర్తుచేస్తుంది. అలాగే ముస్లిం కుటుంబాలపై ప్రస్తుతం జరుగుతున్న మానసిక దాడి, తదితర ఒత్తిడులను ఆదారం చేసుకుని ముస్లిం అస్థిత్వ ఉద్యమాలు తలెత్తడం సమస్యను మరింత జఠిలం చేస్తుందనే ఆలోచన ఒక వాస్తవం. ఈ పరిస్థితుల్లో గత వారసత్వంగా ఉన్న సామరస్య స్థితిని ఆధారం చేసుకుని వర్గదృక్పథంతో మాత్రమే సమస్యను పరిష్కరించగలం అనే వాదనను సమర్థించటానికి ఈ కథ పూర్తిగా ఆలంబనగా నిలుస్తుంది.

చదువుకొన్న అన్న టీచరుద్యోగంలో స్థిరపడి నెలనెలా వచ్చే జీతం పంటతో భద్రత జీవితంలో ఉంటే, వ్యవసాయం చేసుకునే తమ్ముడు అస్థిరత్వంతో కొంత భూమిని అమ్ముకోవటం కథాంశంతో కుటుంబ సంబంధాల్ని మానవీయ కోణంతో అద్భుతంగా ఆవిష్కరించిన కథ సన్నపురెడ్డి వెంకటరెడ్డి రాసిన 'తమ్ముడి ఉత్తరం' కథ. జి.ఎస్. రాంమోహన్ కథ 'పులిజూదం' లో గతకాలం ఇచ్చిన హోదాతో ఊరి పెత్తందారీగా ఉన్న ఎంకారెడ్డి దిగజారుతున్న ఆర్థిక పరిస్థితిలో 'హోదాను' కాపాడుకోవడానికి విఫలప్రయత్నం చేయడం, కొత్తగా డబ్బు సంపాదిస్తూ వడ్డీలు ఇచ్చే సుబ్బారాయుడు క్రమంగా ఆ స్థానంలోకి వస్తున్న పరిణామాన్ని రచయిత చాలా సహజంగా చిత్రించారు. చాలా క్లిష్టమైన ఈ మార్పుని రచయిత కథగా మలిచిన తీరు ప్రశంసనీయం.

కంప్యూటర్ ఉద్యోగాలతో ముడిపడిన నూతన తరం జీవితాలలో ఉన్న భీభత్సాన్ని 'వాల్ పేపర్' లో వివిన మూర్తి చక్కటి కథగా మలిచారు. కంప్యూటర్ స్క్రీన్‌లోని వాల్‌పేపర్‌ను ఉద్దేశించిన ఈ శీర్షిక కథలోని నాయికానాయకుల జీవితాలలోని కృత్రిమ పార్శ్వానికి ప్రతీకగా నిలుస్తుంది.

'కింద నేల ఉంది' అంటూ ఖదీర్‌బాబు రాసిన పెద్ద కథలో జీవితం చదవాల్సిందే. నాయీ బ్రాహ్మణ కుటుంబాలలో ఆర్థికంగా వృద్ధి చెందిన నూతన తరం ప్రస్తుత ప్రధాన స్రవంతి ఎగువ మధ్యతరగతి ఆర్థిక వర్గాలలో కలుస్తుంది. అయితే వారు ఎదగడానికి తోడ్పడిన నేపథ్యం ఎంతటి అమానవీయంగా, ఎంతటి సంఘర్షణాత్మకంగా ఉందో తెలుసుకోవాలంటే కథ చదవాల్సిందే. -ఈ కథలలో. ఇక చెప్పుకోవాల్సిన మరో కథ బృంద. కాశీభట్ల వేణుగోపాల్ రాసిన ఈ కథ మానసిక ఎదుగుదల తక్కువగా ఉన్న బాలల పట్ల అనుసరించాల్సిన పద్ధతిని అవగాహన కలిగిస్తుంది. చాలా హృద్యంగా రాసిన ఈ కథ సరికొత్త కోణాన్ని ఆవిష్కరిస్తుంది.

ఇంకా ఈ సంపుటిలో కవనశర్మ 'స్పృహ', ఓల్గా 'అత్తిల్లు', వి.ప్రతిమ'ఖండిత', అట్టాడ అప్పల్నాయుడు 'షా', ఆరి సీతారామయ్య 'మళ్ళానాలుగేళ్ళకి', అబ్బూరి ఛాయాదేవి'అదో సంస్కృతి', ఎం. హరికిషన్ 'ఒక మైనారిటీ కాలేజి కథ', పి. చిన్నయ్య'మెట్టభూమోడు', జొన్నలగడ్డ రామలక్ష్మి 'విముక్తుడు', కె.ఎ.మునిసురేష్ పిళ్ళే 'రాతి తయారీ' కథలు ఉన్నాయి. అన్నీ కూడా చక్కటి కథా నిర్మాణంతో సామాజిక స్పృహతో కూడుకున్న కథలే. వీటన్నిటినీ ఏరికూర్చిన వారిని అభినందించాల్సిందే. ఈ పుస్తకానికి రామకృష్ణ గారి ఇంటర్యూ ఒక గొప్ప చేర్పు. కథలు చదివిన వెంటనే పాఠకులు తమ అభిప్రాయాలను ఇంటర్యూలోని అభిప్రాయాలతో పోల్చిచూసుకోవచ్చు. అలాగే మునిపల్లి రాజు గారి ముందుమాటలో కథలపట్ల చాలా విలువైన అభిప్రాయాలు కథకులకు ఉపకరిస్తాయి. ఈ పుస్తక సంపాదకులు డా॥ వి.ఆర్.రాసాని, మధురాంతకం నరేంద్రలు ఒక మంచి పుస్తకం తీసుకురావడాన్ని అభినందించాల్సిందే.

కథావార్షిక 2005 కథల సంపుటి
వివిధ రచయితల కథల సంపుటి పేజీలు: 218 వెల: రూ.75/-
పుస్తకాలు దొరుకు చోటు: ఎం. నరేంద్ర, 15-541/1, శ్రీపద్మావతీ నగర్, తిరుపతి-2 మరియు అన్ని ప్రముఖ పుస్తకాల షాపుల్లో.

- వీరప్రసాద్

స్వీకారం

ఓడిన మనిషీ గెలుపు మనసుదే !
పగడపాల కట్టా తిరుమల
పేజీలు : 32
ప్రతులకు : ఎమరాల్డ్ పబ్లికేషన్స్
ప్లాట్ నెం. 73, సెకండ్ ఫేస్,
జె.పి.ఎన్.నగర్,
మియాపూర్, రంగారెడ్డి జిల్లా.



కరీంనగర్
శతసంవత్సరాల ఉత్సవం
వెల : 25/-, పేజీలు : 21
ప్రతులకు :
సి.హెచ్ రాజలింగం
స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాకవి,
సీనియర్ జర్నలిస్ట్ (గోల్కొండపత్రిక)
సిరిసిల్ల, కరీంనగర్ జిల్లా



కావలసిన పదార్థాలు

వేరుశనగపప్పు(పల్లీలు) - రెండు కప్పులు
శనగ పిండి - రెండు కప్పులు
బియ్యపిండి - అరకప్పు
అల్లంవెల్లుల్లి పేస్టు - ఒక స్పూను
పచ్చిమిర్చి తరుగు - పావుకప్పు
వనస్పతి - పావుకప్పు
కారం - అరస్పూను
ఉప్పు - తగినంత
పసుపు - చిటికెడు
నూనె - సరిపడేంత

తయారు చేసే విధానం

ఓ గిన్నెలోకి శనగపిండి, బియ్యప్పిండిలను తీసుకోవాలి. వనస్పతి కరిగించి దీనిలో వేయాలి. తరువాత నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేయాలి. తగినంత నీటితో పకోడీ పిండిలా కలుపుకోవాలి. పకోడీల్లా చేసి నూనెలో వేయాలి. ఎర్రగా వేగిన తర్వాత తీసివేయాలి.

పల్లీ పకోడీలు

కావలసిన పదార్థాలు

పచ్చికొబ్బరి తురుము - నాలుగు కప్పులు
పంచదార - రెండు కప్పులు
యాలకుల పొడి - పావుస్పూన్
నెయ్యి - అరకప్పు
జీడిపప్పు - పావు కప్పు
కిస్‌మిస్ - పావుకప్పు

కొబ్బరి స్వీట్

తయారు చేసే విధానం

ఓ గిన్నెలో పంచదార వేసి కొద్దిగా నీరు పోసి పొయ్యి మీద పెట్టి పాకం పట్టుకోవాలి. తరువాత కొబ్బరి తురుమును అందులోవేసి బాగా ఉడికించాలి. ఆ మిశ్రమానికి నెయ్యి, యాలకుల పొడి కలపాలి. ముద్దగా అయ్యేంత వరకూ ఉడికించాలి. ఆ తర్వాత ఓ పళ్లానికి నెయ్యి రాసి, అందులో ఈ ముద్దను వేసి సమంగా సర్దాలి. దీనిపై నేతితో వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను అద్దాలి. చల్లారాక నచ్చిన ఆకారంలో ముక్కలు కోసుకోవాలి.

- జ్యోతి

పండితుడు పామరుడు

పెండెం జగదీశ్వర్

పూర్వం కాశీలో సునందుడు అనే పండితుడు ఉండేవాడు. ఆయన ఊరూరూ తిరుగుతూ ప్రజలకు శాస్త్రాలు, పురాణాలు చెప్తూ ఉండేవాడు. ఆయనకు చదువుకున్న వాళ్లంటే ఇష్టం. చదువుకోని వాళ్లను గురించి హేళనగా మాట్లాడుతుండేవాడు. అందుకనే ఆయనంటే చాలామందికి ఇష్టముండేది కాదు. కాకపోతే పురాణాలు, శాస్త్రాలు చదివిన వ్యక్తిగా అతణ్ణి గౌరవించేవారు. ఒకరోజు సునందుడు పని మీద పక్క ఊరికి ప్రయాణమయ్యాడు. దారిలో ఒక పెద్ద నదిని దాటాల్సి వచ్చింది. బాడుగకు పడవ మాట్లాడుకుని, ఎక్కాడు.

పడవలో ప్రయాణం సాగుతోంది. వాతావరణం ఆహ్లాదంగా ఉంది. దాంతో హుషారుగా పడవ నడిపే వాడితో మాటలు మొదలుపెట్టాడు సునందుడు. మధ్యలో, "ఒరేయ్... నువ్వు తర్కశాస్త్రం చదువుకున్నావా?" అని అడిగాడు.

"లేదండయ్యగారూ... నేనే శాస్త్రం చదవలేదు" కాస్త సిగ్గుపడుతూ చెప్పాడు అతను.

"తర్కశాస్త్రం చదవని నీ బతుకు వ్యర్థం" అన్నాడు సునందుడు. "పోనీ దాన్ని వదిలెయ్... మీమాంస అంటే ఏంటో తెలుసా నీకు?" సునందుడు మళ్లీ అడిగాడు.

"నాకు మేక మాంసం, కోడి మాంసం తప్ప ఇంకే మాంసం తెలియదయ్యా..." అమాయకంగా అన్నాడు పడవ నడిపేవాడు.

అందుకు సునందుడు గట్టిగా చెవులు మూసుకొని, "హరి... హరి... నేనడిగింది మాంసం గురించి కాదురా. మీమాంస గురించి. మీమాంస అంటే ఏంటో తెలుసా?" కాస్తంత చిరాగ్గా అడిగాడు.

"అయ్యా! నేనసలు బడికే వెళ్లలేదు. నాకు పడవ నడపడం తప్ప ఏ శాస్త్రం తెలియదు" నిజాయితీగా చెప్పాడు పడవవాడు.

"ఇంకేముంది? నీ జన్మంతా వృథానే. ఇవేవీ తెలియని నువ్వు ఎలా బతుకుతున్నావురా?!" అన్నాడు సునందుడు వెటకారంగా.

అతని మాటలు పడవవాడికి బాగా కోపం తెప్పించాయి. కాకపోతే అతని మీద వున్న గౌరవంతో ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయాడు. అలా కొద్దిసేపు గడిచింది.

సునందుడు ప్రయాణిస్తున్న పడవ నది మధ్యలోకి చేరుకుంది. అప్పుడే హఠాత్తుగా ఈదురుగాలితో కూడి తుఫాను మొదలైంది. ఈదురుగాలికి పడవ అటూ ఇటూ ఊగిపోతోంది. మరోవైపు నది ప్రవాహం విపరీతంగా పెరిగిపోతోంది. పడవ నడపడం సాధ్యంకావట్లేదు.

అప్పుడు పడవవాడు, "అయ్యా.... మీకు ఈత వచ్చా?" వినయంగా సునందుడిని అడిగాడు.

"రాదు. ఏం?!" నొసలు చిట్లించి అన్నాడు సునందుడు.

అందుకతను, "ఇంకాసేపట్లో పడవ నీళ్లల్లో కొట్టుకుపోబోతోంది. నాకు మీలా ఏ శాస్త్రాలూ రావు. ఈత మాత్రం వచ్చు. నన్ను నేను రక్షించుకుంటాను. మీ సంగతి మీరే చూసుకోండి" అంటూ గబాల్న నీళ్లల్లో దూకేశాడు. ఆ వెంటనే పడవ మునిగి, పండితుడు నీళ్లల్లో పడిపోయాడు. ఆయాసంతో రొప్పుతూ నీళ్లు మింగసాగాడు. ఈత రాకపోవడంతో చివరకు ప్రాణాలు విడిచాడు. పడవవాడు మాత్రం క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నాడు.